సమావేశము - VII
వాల్యూము - I
నెం. 5

వెల : రూ. 19-00
17 మార్చి, 2017
శుక్రవారం,
(శక సం. 1938,
ఫాల్గుణం - 26)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>

I. ప్రశ్నోత్తరాలు ... 1

II. సభా కార్యక్రమం : ... 17

1. ప్రత్యేక ప్రస్తావనలు.
2. వాయిదా తీర్మాన తిరస్కరణ.

III. 2017-18 సంవత్సరపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై చర్చ (కొనసాగింపు) ... 18

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఏడవ సమావేశము – ఐదవ రోజు)

## శుక్రవారం, మార్చి 17, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### I. ప్రశ్నోత్తరాలు

మిస్టర్ ఛైర్మన్ : గౌరవ సభ్యులందరికీ నమస్కారం, సభకి స్వాగతం. ఇప్పుడు క్వశ్చన్ అవర్ టేకప్ చేద్దాం.

### విదేశీ విద్య కొరకు ఆర్థిక సహాయం

ప్రశ్న నెం.1964 (21)

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:-గౌరవనీయులైన ఇంధన మరియు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి గారు ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం పేద విద్యార్థులకు మద్దతు ఇస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన విద్యార్థులు, చేసిన వ్యయ వివరాలు ఏమిటి?

గౌ. ఇంధన మరియు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్‌రెడ్డి):- అ) అవునండీ.

ఆ)

| సంవత్సరం | వర్తింపయిన ఎస్.సి. విద్యార్థులు | చేసిన వ్యయం (రూ. లక్షలలో) |
|---|---|---|
| 2014–15 | 77 | 590.00 |
| 2015–16 | 142 | 1139.52 |
| 2016–17 | 128 | 2380.00 |

| సంవత్సరం | వర్తింపయిన మైనారిటీ విద్యార్థులు | చేసిన వ్యయం (రూ. లక్షలలో) |
|---|---|---|
| 2015 జూలై/ఆగస్టు | 226 | 2279.72 |
| 2016 జనవరి/ఫిబ్రవరి | 237 | 918.18 |
| 2017 ఫిబ్రవరి | 132 | ప్రక్రియ కొనసాగుతున్నది |

| సంవత్సరం | వర్తింపయిన ఎస్.టి. విద్యార్థులు | చేసిన వ్యయం (రూ. లక్షలలో) |
|---|---|---|
| 2014–15 | 30 | 1.30 |
| 2015–16 | 43 | 2.75 |
| 2016–17 | 24 | 1.95 |

15-03-2017 నాటికి, తాత్కాలికంగా 105 మంది వెనుకబడిన తరగతుల అభ్యర్థులను ఎంపిక చేయడమయింది. తదుపరి ఎంపిక ప్రక్రియ కొనసాగుతున్నది.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, మొట్టమొదటిసారి తెలంగాణ ప్రభుత్వం పేదవారైన మెరిట్ ఉన్న విద్యార్థులకు విదేశాలలో విద్యకోసం అనే అద్భుతమైన పథకానికి ఇంతకుముందు రూ.10.00 లక్షలు ఉంటే, దానిని రూ.20.00 లక్షలకు పెంచడం చాలా సంతోషకరమైన విషయం. దీనివల్ల ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు. పోయిన సంవత్సరం నుంచి బిసిలకు ఈ పథకాన్ని వర్తింప చేయడం వలన వారు కూడా సంతోషపడుతున్నారు. కొత్తగా పేద బ్రాహ్మణులకు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా చేకూరుస్తామని గౌరవ ముఖ్యమంత్రి ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. అది ఎప్పటి నుండి అమలవుతుందని తమరి ద్వారా తెలుసుకోదలచుకున్నాను. దీనికి సంబంధించి నాకు కొన్ని

సందేహాలున్నాయి. ఒకటి – ఈ పథకం క్రింద ఇచ్చే డబ్బులు రూ.10.00 లక్షల నుంచి రూ.20.00 లక్షలకు పెంచడం వలన పోటీ ఎక్కువయింది. కాబట్టి సెలక్షన్ ప్రాసెస్ ఎట్లా ఉంటుంది?

రెండవది – ఈ మధ్యకాలంలో అక్కడ అమెరికాలో ట్రంప్ గారి విధానాల వల్ల మన విద్యార్థులకు కొంత వరకు నష్టం జరుగుతుందని అంటున్నారు. ఇంతకుముందు విద్యార్థులు మొదట అప్లికేషన్ పెట్టుకున్న తరువాత అర్జెంటుగా పోకపోతే ఒక వారమో, రెండు వారాలో అనుమతి తీసుకునే వారు. ఇవ్వాళ అర్జెన్సీ ఉందని, విద్యార్థులు వీసా తీసుకొని విదేశాలకు వెళ్లి పోవలసి వస్తోంది. అప్లికేషన్ మాత్రం ఇక్కడ ఉంటుంది. కాబట్టి అటువంటి అప్లికేషన్లను కూడా కన్సిడర్ చేస్తున్నారా, లేదా? చేయవలసిన అవసరముందని, తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మూడవది – అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గారు... తమ దేశానికి ఐదు దేశాల వారు రావొద్దని ఒక నిబంధన పెట్టడం జరిగింది. ఓవర్సీస్ విద్యానిధి క్రింద మన రాష్ట్రం మాత్రం ఐదు దేశాలలో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించవచ్చని చెబుతూ, ఆదేశాలివ్వడం జరిగింది. అయితే ట్రంప్ గారి ఆదేశాల నేపథ్యంలో యుఎస్ఎలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నందున అక్కడ మన రాష్ట్ర విద్యార్థులు భయాందోళనలో ఉన్నారు. మనం అందించే ప్రోత్సాహం ఐదు దేశాలకు మాత్రమే వెళ్లే వారికి కాకుండా ఇంకా వేరే దేశాలకు పోయే విద్యార్థులకు కూడా ఇవ్వగలమా?

నాల్గవది – అక్కడ ఉన్న విద్యార్థులు ఫస్ట్ ఇయర్ చదువుకుంటూ, చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్నారు. కానీ, ట్రంప్ గారి ఆదేశాల వల్ల అక్కడ చదువుకోవడానికి వెళ్లిన వారు ఉద్యోగాలు చేస్తే అరెస్ట్ చేసి జైలుకు పంపిస్తారనే భయంతో ఉన్నారు. అటువంటి ఇబ్బందులు ఉన్నప్పుడు అక్కడ ఫస్ట్ ఇయర్ చదివినవారు సెకండ్ ఇయర్ చేసే విధంగా, అప్లై చేసుకోవడానికి ఏమైనా అవకాశం ఉందా? దీనితోపాటు కుటుంబంలో ఒక్కరికే ఇవ్వాలని మెన్షన్ చేశారు. సాధారణంగా రెండవ వ్యక్తికి కూడా విదేశాలకు వెళ్లి చదువుకోవడానికి ఏమైనా సడలింపు ఇస్తారా?

ఈ పథకంలో కనీస వార్షిక ఆదాయం రూ.2.00 లక్షలు అని పెట్టాం. కర్ణాటకవంటి రాష్ట్రంలో రూ.4.00 లక్షల వరకు ఉన్నది. కాబట్టి ఇంకో రూ.2.00 లక్షలకు పెంచే అవకాశముందా? ఇంత అద్భుతమైన పథకాన్ని ప్రవేశ పెట్టారు కాబట్టి తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి ఈ విషయాలు కూడా తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, గౌరవ మంత్రిగారికి విన్నవించేది ఏమిటంటే, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ ఇచ్చారు. నాకు తెలిసి అక్కడ ఉన్నటువంటి కాలేజీలలో విద్యార్థులు జాయిన్ కూడా అయ్యారు. ఇది చాలా మంచి పథకం. కానీ సెకండ్ ఇన్‌స్టాల్‌మెంట్ ఇప్పటి వరకు అందకపోవడం వలన వారి తల్లిదండ్రులు చాలా ఆందోళన చెందుతున్నారు. అక్కడ డాలర్ల రూపంలో రూ.5.00 లక్షలు, రూ.10.00 లక్షలు చెల్లించే స్థాయి వారి తల్లిదండ్రులకు లేదు. ఏదో మన ప్రభుత్వం ఇస్తుందని నమ్మకంతో పోయారు. ఇన్‌టైంలో ఇవ్వకపోవడం వలన అక్కడ ఉన్నటువంటి కొంత మంది విద్యార్థులను యూనివర్సిటీ నుండి తీసేశారు.

గౌరవ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు చెప్పినట్లు, అమెరికా దేశంలో ట్రంప్ గారి ప్రభుత్వం వచ్చిన తరువాత అక్కడ ఒక రాష్ట్రం నుండి ఇంకో రాష్ట్రానికి వెళ్లినప్పుడు చెకింగ్ చేస్తున్నారు. ఫ్లైట్లలో చెక్ చేస్తున్నారు. అలాంటి సమయంలో మన ప్రభుత్వం విద్యార్థులకు డబ్బులు చెల్లించనందు వలన నాకున్న సమాచారం ప్రకారం 30 శాతం మంది విద్యార్థులు తిరిగి వస్తున్నారు. కాబట్టి, దీని విషయంలో ప్రభుత్వం తక్షణమే విద్యార్థులకు ఎంత డబ్బులు ఇచ్చేది ఉందో అంతవరకు తొందరగా విడుదల చేయాలి. ఆ విషయంలో గౌరవ మంత్రిగారు చర్య తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు–హైదరాబాద్) : అధ్యక్షా, మొదట నేను తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మన ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లడానికి రూ.10.00 లక్షల నుండి రూ.20.00 లక్షలకు పెంచడం జరిగింది. ఎలిజిబిలిటీ క్రైటీరియా ఏదైతే ఉందో, అందులో పేరెంటల్ ఇన్‌కమ్ రూ.2.00 లక్షలు పెట్టడం జరిగింది. కానీ చుట్టుపక్కల ఉన్న రాష్ట్రాలు దానిని రూ.6.00 లక్షల వరకు పెంచడం జరిగింది. కాబట్టి అటువంటి ప్రతిపాదనలు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏదైనా ఉందా?

అలాగే గ్రాడ్యుయేషన్‌లో 60 శాతం మార్కులు ఉన్న విద్యార్థులకు మాత్రమే అక్కడికి వెళ్లి చదువుకోవడానికి అవకాశముందని చెప్పారు. వేరే రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు 55 శాతం వరకు మార్కులు తగ్గించారు. మన ప్రభుత్వం ఐదు దేశాలకే (యుఎస్ఎ, యుకె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్) విద్యార్థులు వెళ్లి చదువుకోవడానికి ప్రోత్సాహం కల్పిస్తోంది. ఇంతకుముందు గౌరవ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు చెప్పినట్లు, అమెరికాలో పరిస్థితి చాలా ఘోరంగా ఉంది కాబట్టి పిల్లలు ఎప్పుడు తిరిగి వస్తారో అని వారి తల్లిదండ్రులు భయందోళనలో ఉన్నారు.

జర్మనీ, న్యూజిలాండ్, స్వీడన్, నెదర్లాండ్, ఫ్రాన్స్, డెన్మార్క్, రష్యా, చైనాలో చాలా మెడికల్ కాలేజీలు ఉన్నాయి కాబట్టి అక్కడికి మన విద్యార్థులు వెళుతుంటారు. కాబట్టి ఆ దేశాలకు వెళ్లే విద్యార్థులకు ఈ పథకాన్ని అందించే విధంగా ఏమైనా ప్రతిపాదన ఉందా? అదేకాకుండా వారు సర్క్యులేట్ చేసిన నోటులో 2016-2017 సంవత్సరంలో 24 మంది ఎస్టీ విద్యార్థులు క్వాలిఫైనట్లు చెప్పడం జరిగింది. దానికి రూ.1.95 లక్షలు ఖర్చయినట్లు చెప్పారు. ఒక్కొక్క స్టూడెంట్ పైన దాదాపు రూ.8,000 ఖర్చు పెట్టినట్లు తెలుస్తుంది. ఈ ఫిగర్స్ ఎట్లా ఇచ్చారని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు, శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు గారు, శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. వాస్తవమే. అయితే వారు చెప్పినట్లు, వీసాలకు సంబంధించిన సమస్యలు, ఇతర సమస్యలు రావడం వల్ల అక్కడ ఉన్న విద్యార్థులను రిటర్న్ పంపించిన కేసులు ఒకటి, రెండు మా దృష్టికి వచ్చాయి తప్ప, ఫీజు చెల్లించలేక పోవడం వల్ల ఎవరూ కూడా ఇప్పటి వరకు తిరిగి వచ్చిన సందర్భం లేదు. గతంలో కొన్ని ఇబ్బందులున్న మాట వాస్తవం. వాటన్నింటిని మాడిఫై చేసి, ఎక్కడా కూడా విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఆదేశాలివ్వడం జరిగింది.

ఈ పథకాన్ని 2013-2014 సంవత్సరంలోనే ప్రారంభించారు. అప్పుడు ఈ పథకం ద్వారా రూ.10.00 లక్షలను ఇస్తున్నప్పటికీ, వాటిని రెండు విడతలుగా చేసి మొదట రూ.5.00 లక్షలు, తర్వాత రూ.5.00 లక్షలు ఇచ్చేది. మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేసిన విజ్ఞప్తి మేరకు వాస్తవ ఖర్చు ఎట్లా ఉంటుందని అంచనా వేసి, కాలేజి ఖర్చులకు మాత్రమే కాకుండా ఇతర అవసరాల మేరకు గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.20.00 లక్షలకు పెంచడం జరిగింది.

గతంలో ఒక కుటుంబంలో ఒక్క విద్యార్థికి మాత్రమే అవకాశముండేది. చదువుకునే అవకాశం అందరికీ ఇవ్వాలి, ఒకరు చదువుతున్నారు కాబట్టి ఇంకొకరికి ఇవ్వకూడదనే పద్ధతి మంచిది కాదని, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మధ్యనే దానిని కూడా మార్చాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా అప్లై చేసే విధానానికి సంబంధించి, ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాల్సి ఉంటే, గతంలో నిబంధనల ప్రకారం కమిటీ ముందు ఆరు నెలలకు ఒకసారి చొప్పున రెండుసార్లు హాజరు కావలసి ఉంటుంది. దానిని కూడా ఇప్పుడు సడలించి 3 నెలలకు ఒకసారి కమిటీ సమావేశమై వెంటనే విద్యార్థులను సెలక్షన్ చేయాలని చెప్పడం జరిగింది.

అలాగే ఎవరైనా విద్యార్థులు ఇతర దేశాలకు తొందరగా వెళ్లవలసి వీసా ఉండి, కమిటి ముందు హాజరు కాలేని పరిస్థితి ఉంటే, వారి తరఫున వారి తల్లిదండ్రులు గాని, బంధువులు గాని హాజరై, అన్ని పేపర్లను సబ్‌మిట్ చేసి, అవి సక్రమంగా ఉంటే ఫీజులు పంపించడం జరుగుతోంది. గౌరవ మంత్రి కెటిఆర్ గారు కూడా... నాకు కూడా కొన్ని మెయిల్స్ వస్తున్నాయి, వాటిని ఎవరు ఫార్వర్డ్ చేస్తారని అడగడం జరిగింది. చిన్న చిన్న సమస్యలు ఏమున్నా తప్పకుండా మా దృష్టికి వస్తే, వెంటనే వాటిని పరిష్కరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం.

ఇప్పటి వరకు యుఎస్ఎ, యుకె, కెనడా, ఆస్ట్రేలియా, సింగపూర్ దేశాలకు వెళ్లే అవకాశం ఉన్న మాట వాస్తవం. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ మధ్యకాలంలో అమెరికాలో ట్రంప్ గారి ప్రభుత్వం వచ్చిన తరువాత అక్కడ ఉన్న విద్యార్థులకు సమస్యలు ఎదురవుతున్నాయి. అలాగే ఇతర దేశాలకు వెళ్లే విదార్థుల నుండి కూడా విజ్ఞప్తులు వస్తున్నాయి. దాంట్లో ప్రధానంగా విద్య ఏ ఏ దేశాలలో ప్రధానంగా ఉంది, ఏ దేశాలకు వెళితే విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందనే విషయంలో చర్చ చేస్తే జర్మనీ, న్యూజిలాండ్, సౌత్ కొరియా, ఫ్రాన్స్, జపాన్ వంటి దేశాలలో బాగా ఉన్నట్లుగా ఒకసమాచారం ఉంది. దాన్ని కూడా పరిశీలన చేసి, త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రి గారికి నివేదించి దానికి సంబంధించిన నిర్ణయాన్ని కూడా తీసుకోబోతున్నాం.

అదేవిధంగా తల్లిదండ్రుల వార్షిక ఆదాయ పరిమితిని మరొక రూ.2.00 లక్షలు పెంచాలని గౌరవ సభ్యులు అడిగారు. తప్పకుండా దానిని కూడా పరిశీలించి, వీలైనంత ఎక్కువ మంది విద్యార్థులను ప్రోత్సహించే పద్ధతుల్లో నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నాం. percentage of marks కు సంబంధించి ఇప్పటి వరకు 60 శాతం పైబడి ఉన్న విద్యార్థులకు మాత్రమే ఉన్నత చదువుల కొరకు విదేశాలకు పంపించే పద్ధతి ఉండేది. అలా పెట్టడం వల్ల చాలా తక్కువ మంది విద్యార్థులే వస్తున్నారు, ఎంకరేజ్‌మెంట్ లేదనే విధంగా విజ్ఞప్తులు వస్తున్నాయి. దానికి సంబంధించి 55 శాతానికి తగ్గించాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి చెప్పడం జరిగింది. అందుకు వారు కూడా అంగీకరించడం జరిగింది. తొందరలోనే దానిని కూడా 55 శాతానికి తగ్గించే విధంగా తీసుకురావడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం. 1842 సభ్యుడి కోరికమేరకు వాయిదా వేయడం జరిగింది.

## కల్వకుర్తి, జడ్చర్ల మరియు షాద్‌నగర్ శాసనసభ నియోజకవర్గాల్లో త్రాగునీటి సమస్య

ప్రశ్న నెం.1833(23)

శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గత వర్షాకాలంలో కల్వకుర్తి, జడ్చర్ల, షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాలలో లోటు వర్షపాతం నమోదైన విషయం వాస్తవమేనా?

ఆ) ఈ ప్రాంతాలలో ప్రజలు తీవ్రమైన త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఇ) అయితే, త్రాగునీటిని సరఫరా చేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవ ముఖ్యమంత్రిగారి తరపున గౌరవనీయులైన సమాచార, సాంకేతిక, మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, ఐ&సి, పిఇ, చక్కెర, గనులు & భూగర్భ, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- అ) లేదండీ.

ఆ) అవునండీ. కొన్ని జనావాసాలలో ప్రజలు త్రాగునీటిని తక్కువగా పొందుతున్నారు.

ఇ) సదరు జనావాసాలలో త్రాగునీటి సమస్యను నివారించడానికి రవాణా, ప్రయివేటు బోరు బావులను అద్దెకు తీసుకోవడం ద్వారా సురక్షితమైన త్రాగునీటిని సరఫరా చేయడమవుతున్నది.

శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి (స్థానిక సంస్థలు - మహబూబ్‌నగర్) : అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షాలు బాగా పడినా, షాద్‌నగర్, కల్వకుర్తి, జడ్చర్ల మండలాలలో అతి తక్కువ వర్షపాతం పడింది. గత మూడు సంవత్సరాలుగా అదే పరిస్థితి ఉంది. దాంతో భూగర్భ జలాలు తగ్గిపోయి, ఎన్ని బోర్లు వేసినా నీళ్లు పడడం లేదు. గత ఎండాకాలంలో ట్యాంకర్స్ ద్వారా నీళ్లు పంపిణీ చేశారు. షాద్‌నగర్, కల్వకుర్తి, జడ్చర్ల మండలాల్లో చాలా తీవ్రమైన నీటి సమస్య ఉంది. గౌరవ మంత్రిగారు చెప్పిన విధంగా నీటి సమస్య లేకుండా ట్యాంకర్స్‌ను కూడా ఇంకొంత పెంచాల్సిన అవసరముందని, తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు చెప్పినట్లు, వారు చెప్పిన నియోజక వర్గాల్లో వర్షాభావ పరిస్థితుల వల్ల నీటి సమస్య నెలకొని ఉండడం వల్ల అక్కడ తగు మొత్తంలో నిధులు వెచ్చించి, గత సంవత్సరం ఎండాకాలంలో సాధ్యమైనంత వరకు త్రాగునీటి సమస్య లేకుండా చూసుకోవడం జరిగింది. వారు చెప్పినట్లు మిషన్ భగీరథ ఈ సంవత్సరం పూర్తవడంతో, ఈ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం దొరుకుతుంది. అయితే ఈ సంవత్సరానికి సంబంధించిన ప్రణాళికను కూడా ఇప్పటికే రూపొందించుకున్నాం. జడ్చర్ల మండలానికి రూ.2.47 కోట్లు, కల్వకుర్తి మండలానికి రూ.6.74 కోట్లు, షాద్‌నగర్ మండలానికి రూ.6.98 కోట్లు మంజూరు చేసి, ఈ నిధులు మొత్తాన్ని వెచ్చించి ఎక్కడైతే అవసరముందో అక్కడ బావులను అద్దెకు తీసుకోవడం, లేనిచోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడం ఆ రకంగా ఎలాంటి సమస్య లేకుండా చేస్తాము. తండాల్లో గాని, గ్రామాల్లో గాని ఎక్కడైతే నీటి సమస్య తీవ్రంగా ఉందనే విషయాన్ని మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే తప్పకుండా ఆ సమస్యను పరిష్కారం చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## టి.ఎస్.ఆర్.టి.సి. ఖాళీ భూముల ఉపయోగం

ప్రశ్న నెం.2069(24)

శ్రీ కర్నె ప్రభాకర్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) వినియోగించని ఖాళీ భూములను లీజుకి ఇవ్వడం లేదా వినియోగించడం ద్వారా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వనరులను మెరుగుపర్చే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి (శ్రీ పి. మహేందర్ రెడ్డి):- అ) అవునండీ.

ఆ) వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. ఆదిలాబాదు, ఖమ్మం, కరీంనగర్, మెదక్, నల్గొండ, రంగారెడ్డి, వరంగల్, హైదరాబాదు జిల్లాలోని 20 (ఇరవై) ఖాళీ భూములను గుర్తించి, నిర్మాణం, నిర్వహణ, బదిలీ (బిఓటి) పథకం క్రింద 33 (ముప్పై మూడు) సంవత్సరాల కాలపరిమితి కోసం కౌలుకివ్వాలని ప్రణాళిక రూపొందించడమయింది. "ప్రతిపాదనల విజ్ఞాపనలు" (ఆర్ఎఫ్‌పిలు) ప్రక్రియలో ఉన్నాయి.

2. 69 (అర్వై తొమ్మిది) ఖాళీ స్థలాలను గుర్తించి, ఆయిల్ కంపెనీలకు అంటే మెసర్స్ హిందుస్తాన్ పెట్రోలియం కంపెనీ లిమిటెడ్ (ఇ.41), మెసర్స్ ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ (ఇ.28) కు కౌలుకివ్వాలని ప్రణాళిక రూపొందించడమయింది.

3. 357 బస్‌స్టేషన్లలో మిని థియేటర్లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి వ్యక్తీకరణ కోరడమయింది. 61 స్థలాల కోసం 12 సంస్థలు పాల్గొన్నాయి. వాటికోసం ప్రతిపాదనకు విజ్ఞప్తి (ఆర్‌ఎఫ్‌పి) విడుదలకు త్వరలోనే టెండర్లను జారీ చేయడమవుతున్నది.

4. నిర్మాణం, నిర్వహణ, బదిలీ (బిఓటి) పథకం క్రింద, ముషీరాబాదు వద్దగల ఖాళీ భూమికి ఆసక్తి వ్యక్తీకరణకు కోరడమయింది. ఇద్దరు (2) బిడ్డర్లు తమ ఆసక్తిని వ్యక్తీకరించారు. "ప్రతిపాదనకు విజ్ఞప్తి" (ఆర్‌ఎఫ్‌పి) విడుదల కోసం టెండర్లను త్వరలోనే జారీ చేయడమవుతున్నది.

**10.20 ఉ.** శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, సభ్యుడి కోరికమేరకు ప్రశ్నను వాయిదా వేసే పద్ధతి సభలో ఆనవాయితీగా వస్తూ ఉంది. ఇక్కడ నేను దాదాపు 10 సంవత్సరాల నుంచి ఎం.ఎల్.సిగా ఉంటూ వస్తున్నాను. ఇక్కడ నేను చాలా సీనియర్ సభ్యుడిని. ఒక మంత్రిగారి రిక్వెస్ట్ మేరకు నాది నిన్నటి ప్రశ్న వాయిదా పడింది. ఈ రోజు కూడా సంబందిత మంత్రి గారికి బిజినెస్ ఉండటం వలన తమరి ద్వారా వచ్చిన సూచన మేరకు ప్రశ్నను వాయిదా వేయమని అడిగాను తప్ప, మాట్లాడడానికి నేను రెడీగా లేకకాదు. హౌస్‌లో ఏ విధంగా జరిగిందంటే శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఇన్‌డిసిప్లిన్ మనిషి, ప్రశ్న అడిగితే రాలేదు అనే మాటలు గౌరవ ఉపముఖ్యమంత్రి నుండి వినపడుతున్నాయి. request on behalf of the Minister. దయచేసి శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిగారు కూర్చోండి. it is the prestige, privilege and respect of the Member. How can you stand-up and interrupt me while I am on my legs. I am not yielding. I am always accurate. As per your suggestion only, I have requested the Chair to postpone the question. I am a self-disciplined person and I am in public life for the last more than three decades.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు చెప్పింది వాస్తవం. సదరు మంత్రికి అక్కడ బిజినెస్ ఉండటం వలన మంత్రిగారి రిక్వెస్ట్ మేరకు ప్రశ్న వాయిదా గురించి అడిగారు. ఆ విధంగానే జరిగింది. అయితే ప్రశ్నను ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరిగారికి ట్రాన్స్‌ఫర్ చేసిన సంగతి తెలియదు. వారికి ఆ సమాచారం తెలియకపోవడం వలన మొదటి ప్రశ్నకు అందుకోలేకపోయారు. మరొక విషయం ఉపముఖ్యమంత్రిగారు మీ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. మీ కోరిక మేరకు ఆ ప్రశ్నను తీసుకోమంటే నేను తీసుకోవడానికి రెడీగా ఉన్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్) : అధ్యక్షా, నష్టాలలో కూరుకుపోయిన ఆర్టీసీని బాగుచేసుకోవలసిన అవసరం ఉంది. ఆ శాఖను అభివృద్ధిలోకి తీసుకురావడానికి నిరంతరం పనిచేసే మంత్రిగారు ఉన్నారు. ఆర్టీసీలో పనిచేసే సీనియర్, జూనియర్ అధికారులు, కార్మికులు చాలా కష్టపడి పనిచేస్తున్నారు. ఎందుకంటే వారు సకల జనుల సమ్మెలో పనిచేశారు కాబట్టి, వారు చాలా కసిగా పనిచేస్తున్నారు. ఈ మధ్య కాలంలో నేను పియుసిలో మెంబర్‌గా ఉండి ఆర్టీసీకి సంబంధించిన IBS, JBS అధికారుల దగ్గరకు వెళ్లడం జరిగింది. వాటికి సంబంధించి మేము ఒకటి, రెండు సలహాలు ఇస్తే ఒకనెల కూడా కాకముందే సమస్యలను పరిష్కరించి ప్రయాణికులకు సరైన సౌకర్యాలు కల్పించారు. నేను ఈ ప్రశ్నను అడగటానికి కారణం ఏమిటంటే ఆర్టీసీ రోజు రోజుకు నష్టాలలో కూరుకుపోతుంది.

ఆర్టీసీ రోజురోజుకు నష్టాలలో కూరుకుపోతున్న సందర్భంలో జీహెచ్ఎంసి వారు దాదాపు రూ.300 కోట్లు ఇచ్చినట్లు తెలుస్తుంది. ఉదాహరణకు కర్ణాటక రాష్ట్రంలో ఆర్టీసీలో ఉన్న ఖాళీ స్థలాల్లో సినిమాహాల్స్, బిజినెస్ సెంటర్లు కడుతున్నారు. అయితే అక్కడికి కూడా కమిటీ ద్వారా వెళ్లివద్దామనుకున్నాము. దీనికి సంబంధించి నా సలహా ఏమిటంటే పాత యాడ్ ఏజన్సీలు కావచ్చు, గతంలో దాదాపు 25 సంవత్సరాలుగా ఆర్టీసీలో కూరుకుపోయిన వారు మొత్తం ఆర్టీసీ మీదనే బ్రతుకుతామనే ప్రయివేటు ఏజన్సీలు చాలా ఉన్నాయి. ఆ ఏజన్సీల పట్ల కొంచెం అప్రమత్తంగా ఉండాలి. అది మా దృష్టికి కూడా వచ్చింది. ఈ కమిటీలో ఉన్న మా గౌరవ శాసన సభ్యులు ఏమన్నారంటే 25 శాతం మీరు కలెక్ట్ చేస్తున్నారు. సరిగ్గా వీటిని ప్రభుత్వమే నిర్వహించినట్లైతే 100 శాతం అమౌంట్ వస్తుందని తెలిపారు. ఆర్టీసీని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో నల్గొండ, చిట్యాల, చౌటుప్పల్ ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఉన్నాయి. వాటిని వాడకపోవడం వలన ముళ్ల చెట్లు పెరుగుతున్నాయి. ఇటువంటి స్థలాలు పెద్ద ఎత్తున ఉండి ఉంటాయి. వాటిని బిజినెస్ సెంటర్లగా మార్చి లీజుకివ్వడం ద్వారా లేదా ప్రభుత్వం నిర్వహించడం ద్వారా ఆర్టీసీకి ఆదాయం వస్తుంది. దీనిని ఏదో నామినల్‌గా కాకుండా ఫ్యూర్లీ బిజినెస్‌లాగా చేస్తే ఆర్టీసీని పైకి తీసుకొచ్చినట్లుగా ఉంటుందని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఆర్. భూపతి రెడ్డి (స్థానిక సంస్థలు – నిజామాబాద్) : అధ్యక్షా, శ్రీ కర్నె ప్రభాకర్ గారు చెప్పినట్లు ఆర్టీసీకి చాలా విలువైన భూములున్నాయి. మా నియోజకవర్గమైన డిచ్‌పల్లి, ఇందల్‌వాయిల్ హైవే మీద ఉంటాయి. బస్సులు ఎక్కువగా తిరగడం వలన ట్రాఫిక్ కూడా బాగా ఉంటుంది. అయితే అక్కడ ఉండే లోకల్ అధికారులు

కమీషన్లు తీసుకొని ఖాళీ స్థలాలలో మొక్కజొన్న కంకులు, పండ్లు అమ్మేవారితో దుకాణాలు పెట్టిస్తున్నారు. అక్కడ శుభ్రత లేక పందులు, కుక్కలు తిరుగుతున్నాయి. అక్కడ అపరిశుభ్ర వాతావరణం నెలకొన్నది. గవర్నమెంట్ ఆ స్థలాలను వేలం వేసి కొన్ని షాపులకు లీజుకు ఇవ్వడం లేదా కమర్షియల్ కాంప్లెక్స్‌లను కట్టించి అద్దెలకు ఇవ్వడం ద్వారా ఆర్టీసీకి ఆదాయం వస్తుందని తమరి ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం–మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) : అధ్యక్షా, సిద్దిపేట జిల్లా, కొండపాక మండలంలో దుద్దెడ గ్రామంలో రాజీవ్ రహదారి మీద చాలా కాలం క్రితం బస్టాండ్ కోసం ఏర్పాటు చేసుకున్న భవనం ఉంది. అది నిరుపయోగంగా ఉంటుంది. ఆ స్థలాన్ని పెట్రోల్ బంకుకు గాని, లేదా వ్యాపార కేంద్రాలకు గానీ, ఇచ్చేటటువంటి అవకాశం ఉంటుందా అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో ఆర్టీసీకి సంబంధించిన 150 స్థలాలను గుర్తించి అదనపు ఆదాయాన్ని పెంచుకోవడానికి వివిధ సంస్థలను పిలవడం జరిగింది. వీటి ద్వారా సంస్థ ప్రతి సంవత్సరం సుమారు రూ.30 కోట్ల ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నది. అదే విధంగా 357 బస్టాండ్లలో మినీ సినిమా హాల్స్‌ను నిర్మించడానికి 12 సంస్థలు 61 స్థలాలను తీసుకోవడానికి ముందుకు వచ్చాయి. దీని ద్వారా సుమారు రు.5 కోట్లు వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. ఆర్టీసీకి చెందిన ఖాళీ స్థలాలలో సినిమా హాల్స్‌తోపాటు, పెట్రోల్ బంకులను కూడా నిర్మించడానికి చాలా మంది ముందుకు వచ్చారు. తొందరలోనే ఆర్టీసీ ఆదాయం పెంచుకోవడానికి మరికొన్ని ప్రయత్నాలు చేస్తామని తెలియజేస్తున్నాను.

## ప్రయివేటు కళాశాలల్లో ఒప్పంద అధ్యాపకుల ఉద్యోగాలు

ప్రశ్న నెం 1861 (25)

శ్రీ వి. భూపాల్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (విద్య) మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) ప్రయివేటు జూనియర్, డిగ్రీ కళాశాలలోని కాంట్రాక్టు లెక్చరర్ల పదవులను బడ్జెట్ మంజూరైన పదవులుగా మార్చే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

(ఆ) వారికి 10వ వేతన సవరణ కమీషన్‌ను అమలు చేసే ప్రతిపాదన కూడా ఏదైనా ఉన్నదా?

(ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (విద్య) మంత్రిగారు (శ్రీ కడియం శ్రీహరి) :- (అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వి. భూపాల్ రెడ్డి (స్థానిక సంస్థలు – మెదక్) : అధ్యక్షా, మన దగ్గర జూనియర్ కళాశాలలు 79 ఉన్నాయి. ఆ 79 కళాశాలలో 11 కళాశాలలకు మాత్రమే భర్తీకి సంబంధించిన పోస్టులు శాంక్షన్ అయ్యాయి. మిగతా కళాశాలలో పోస్టులు శాంక్షన్ కాక నిరుద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి వచ్చింది. మిగిలిన 68కళాశాలలో ఉన్న 632 ఖాళీలను ఎప్పటిలోగా ప్రభుత్వం భర్తీ చేస్తుందని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా 2011వ సంవత్సరంలో 9వ పిఆర్‌సి క్రింద ఒప్పంద ఉద్యోగుల వేతనాలను పెంచడం జరిగింది. జూనియర్ ఒప్పంద అధ్యాపకులకు రూ.18,000, డిగ్రీ కళాశాల అధ్యాపకులకు రూ.20,000లకు పెంచడం జరిగింది. ప్రస్తుత పదవ పిఆర్‌సి క్రింద వారి వేతనాలను పెంచే అవకాశం ఉందా? పెంచినట్లైతే జూనియర్ కళాశాల అధ్యాపకులకు రూ.37,000లు, డిగ్రీ కళాశాల అధ్యాపకులకు రూ.40,270 వచ్చే అవకాశం ఉంది. ఈ విధంగా వేతనాలను పెంచే అభిప్రాయం ప్రభుత్వానికి ఉందా అని తమరి ద్వారా ఉప ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ప్రయివేటు జూనియర్ కళాశాల, ప్రయివేటు డిగ్రీ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకుల పదవులను బడ్జెట్ మంజూరైన పదవులుగా మార్చే ప్రతిపాదన ఏదైనా ఉందా అని అడిగారు. ప్రయివేటు జూనియర్ కళాశాల, ప్రయివేటు డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకులను మనం ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించే పరిస్థితి లేదు. మీరు వేసిన ప్రశ్న ఒకటి ఉంది, మీరు అడుగుతున్న ప్రశ్న ఒకటి ఉంది. కానీ ఇక్కడ ఉన్న ప్రశ్న ప్రకారం మొదటి ప్రశ్నకు సమాధానం లేదని చెబుతున్నాం. గవర్నమెంటు జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలను ఇప్పటికే జీ. ఓ. 14 ప్రకారం 50 శాతం పెంచడం జరిగింది. వారికి త్వరలో జూనియర్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకుల మరియు డిగ్రీ కళాశాల అధ్యాపకుల వేతనాలను పెంచే ఆలోచన గురించి ప్రభుత్వం పరిశీలిస్తుంది.

## మదర్సాల్లో అవకతవకలు

ప్రశ్న నెం.1842(22)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవ నీయులైన ఉపముఖ్యమంత్రి (విద్య)దయచేసి ఈ క్రింది విషయములు తెలుపుతారా;

అ) రాష్ట్రంలోని మదర్సాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు చోటు చేసుకుంటున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయినచో, ఆ అవకతవకలపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

ఇ) గత విద్యా సంవత్సర కాలంలో 57,000పై చిలుకు విద్యార్థులు పేర్లు నమోదు చేసుకున్న విషయం వాస్తవమేనా?

ఈ) ఆధార్ కార్డు అనుసంధానంతో ప్రస్తుత విద్యా సంవత్సరంలో కేవలం పది వేల మంది విద్యార్థులు నమోదు చేసుకున్న విషయం కూడా వాస్తవమేనా?

గౌరవ నీయులైన ఉపముఖ్యమంత్రి (విద్య) (శ్రీ కడియం శ్రీహరి):- అ) మొత్తం మదర్సాలలో సర్వశిక్షా అభియాన్ సహకారంతో నడుస్తున్న 511 మదర్సాలలో 2014 — 15 సంవత్సరానికి హైదరాబాద్ జిల్లాకు సంబంధించి 16 మదర్సాలలో అవకతవకలు జరిగినట్లు గుర్తించడమైనది.

ఆ) సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్వహించిన ప్రాథమిక విచారణ ఆధారంగా విద్యార్థుల నకిలీ నమోదులు, వినియోగించబడిన విద్యా వాలంటరీల గౌరవ వేతన చెల్లింపుల కారణంగా పాఠశాల డెప్యూటి ఇన్స్పెక్టర్లు 5, సూపరింటెండెంట్లు 2, సీనియర్ అసిస్టెంట్లను 2, ఒక స్కూల్ అసిస్టెంట్ను సస్పెండ్ చేయడం జరిగింది. సిసి ఏ నిబంధనల ప్రకారం విచారణ కొనసాగుతుంది.

ఇ & ఈ) అవునండీ.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఉప ముఖ్యమంత్రిగారు కొంత వరకు సమాధానం చెప్పారు. ఈ మదర్సాల కార్యకలాపాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్యక్రమానికి ఆధార్కార్డును లింక్ చేసింది. ఆ దిశలో సర్వశిక్షా అభియాన్ నిధుల ద్వారా నడుస్తున్న సిబ్బందికి దాదాపు రూ.7000ల వేతనాలను విద్యా వాలంటరీలకు ఇస్తారు. నేను గౌరవ ఉపముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే అవకతవకలకు పాల్పడిన వారిని సస్పెండ్ చేశారా? లేదా ఆ పథకానికి సంబంధించి రికవరీ చేశారా?అని అడుగుతున్నాను. అడిషనల్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గారు ఆల్రెడీ ఎంక్వైరీని పూర్తి చేశారు. ఇది నిజమని తేలింది. ఐదుగురు డెప్యూటి ఇన్స్పెక్టర్లు, ఇద్దరు సూపరింటెండెంట్లు, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు, స్కూల్ అసిస్టెంట్లు సస్పెండ్ అయ్యారు. రికవరీ ఎంత వరకు చేశారు, అసలు ఆ ఆలోచన ఉందా? లేదా? మానీటరింగ్ మెకానిజంలో ఎక్కడ లోపం ఉంది? రికార్డులలో సిబ్బందిని ఎందుకు ఎక్కువగా చూపిస్తున్నారు? డిపార్ట్మెంట్లో మీకున్న మానీటరింగ్ మెకానిజం ఏమిటి? దాని మీద తీసుకున్న చర్యలను వివరించాలని కోరుతున్నాను. భారతదేశంలో mal-nutrition కేసులు ఎక్కువగా వస్తున్నాయి. మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్మెంట్ పిల్లలకు ఆధార్ కార్డును తప్పనిసరి చేసిన సందర్భంలో జూన్ 30 వరకు పిల్లలు మరియు వంట వారితో సహా ఆధార్ కార్డుతో ఎన్రోల్మెంట్ చేసుకోవాలనే రూల్ పెట్టారు. ఆ విధంగా ఆధార్ కార్డుతో లింక్ చేసుకున్నారా? ప్రపంచ బ్యాంకు ఇచ్చిన పర్సెంటేజ్లు India is the Highest ranking country in the world in mal-nutrition to the children. It is the two fold of the sub-terrain African countries. గ్లోబల్ హంగర్ ఇండెక్స్లో ఇండియా 67వ స్థానంలో ఉంది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ దిశలో తీసుకున్న చర్యలు ఏమిటి? మదర్సాల్లో జరిగిన అవకతవకలు మీ దృష్టికి వచ్చాయా? మైనార్టీ విద్యార్థులకు మంచి జరగాలని చక్కని ఉద్దేశంతో పెట్టిన సంస్థ ఇది. వీటికి సంబంధించి ఏం చర్యలు తీసుకుంటున్నారో తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, తమరి అనుమతితో కొంత కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడ్డ విషయాన్ని క్లారిఫై చేయాలి. ప్రశ్న వాయిదా వేయమని నేను మంత్రిగా ఎవరినీ కోరలేదు. రెండవ విషయం గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు రాకముందు వారి మీద ఎటువంటి కామెంట్ చేయలేదు. కాకపోతే నేను ఎల్ఓపిగారిని అడిగాను. మైక్లో కూడా అడగలేదు. వేరే రకంగా అడిగాను. కాబట్టి సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు వారి హక్కు గురించి, వారి గౌరవం గురించి చాలా మాట్లాడారు. నాకూ దానికి ఎటువంటి సంబంధం లేదని తెలియజేస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం యొక్క నిబంధనల మేరకు సర్వశిక్ష అభియాన్ను మదర్సాను సపోర్టు చేస్తున్నాము. ఈ మదర్సాలు పిల్లలను జాయిన్ చేసుకొని నైబర్హుడ్ పాఠశాలలో చేర్పించడం జరుగుతుంది. వారు మత పరమైన విద్యతోపాటుగా, పిల్లలకు సైన్స్, లెక్కలు, ఇంగ్లీష్ సబ్జెక్టులలో కూడా శిక్షణ అందించవలసిన అవసరం ఉంటుంది. ఆ క్రమంలోనే సర్వశిక్ష అభియాన్ నుండి విద్యా

వాలంటరీలను సపోర్టు చేస్తూ ఉంటాము. వారికి రూ.5,000లతోపాటు మధ్యాహ్న భోజన సౌకర్యం కూడా కల్పించబడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా 1100 మదర్సాలు పనిచేస్తున్నాయి. 2014 - 2015లో 511 మదర్సాలు రాష్ట్ర ప్రభుత్వానికి అసిస్టెన్స్ కొరకు అప్లై చేసుకున్నారు. అప్లై చేసుకున్న 511 మదర్సాలలో, హైదరాబాదులో ఉన్న 16 మదర్సాలలో అనేక అవకతవకలు జరిగాయి. బోగస్ ఎన్‌రోల్‌మెంట్ జరిగింది. విద్యార్థులు లేకుండానే మదర్సాలు ఉన్నట్లు చూపించడం జరిగింది. విద్యా వాలంటరీల నియామకం లేకుండానే ఉన్నట్లు చూపించి డబ్బులు డ్రా చేయడం జరిగింది. ఈ విధంగా జరుగుతుందని ఒక పిటీషన్ వచ్చింది. ఆ పిటిషన్ పైన విచారణ జరిపించడం జరిగింది. 16 మదర్సాలలో అనేక అవకతవకలు జరిగాయని తెలియగానే విద్యాశాఖకు చెందిన 10 మంది అధికారులను సస్పెండ్ చేయడం జరిగింది. ఆ అధికారుల పైన శాఖా పరంగా కఠిన చర్యలను తీసుకోవడమే కాకుండా రికవరీ కూడా చేయడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని 2016 - 2017వ సంవత్సరానికి గాను ఆధార్ కార్డు లింక్‌తో ఎన్‌రోల్‌మెంట్‌ను చేయడం జరిగింది. దీని వలన 122 మదర్సాలు మాత్రమే ప్రభుత్వానికి ఫైనాన్సియల్ అసిస్టెన్స్ కొరకు అప్లై చేసుకోవడం జరిగింది.

**10.40 ఉ.**

గతంలో 64,000 మంది మదర్సాలలో ఉన్నట్లుగా చూపించితే, ఈ రోజు 122 మదర్సాలు మాత్రమే ప్రభుత్వాన్ని అప్రోచ్ అయినాయి. 7475 మంది విద్యార్థులకు మాత్రమే ప్రభుత్వ పరంగా సపోర్ట్‌ను అందించడం జరుగుతున్నది. ఈ విద్యా సంవత్సరంలో ఒక కోటి డెబ్బైమూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం మదర్సాలకు అందజేయడం జరిగింది. ఈ 16 మదర్సాలలో కూడా రూ.48.60 లక్షలు దుర్వినియోగమైనట్లుగా మా దృష్టికి వచ్చింది. దీనిపైన విచారణ జరిపించి, అధికారులపైన చర్యలు తీసుకోవడం జరిగింది. ఆ డబ్బు రికవరీ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మదర్సాల విషయంలో గౌరవ ఉపముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా ఇర్రెగ్యులారిటీస్ గురించి తెలియజేసినారు. నా ప్రశ్న ఏమిటంటే ఇక్కడ చదివే పిల్లలకు రిలీజియస్‌కి సంబంధించి కేవలం ఖురాన్ వంటివే కాకుండా, వారికి మోడ్రన్ ఎడ్యుకేషన్ కూడా సపోర్టుగా ఇవాలనే ఉద్దేశ్యంతో కంప్యూటర్లతో పాటు, వాటిని నేర్పడానికి అసిస్టెంట్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది. 16,000 మదర్సాలలో, 560 మదర్సాలు మాత్రమే ఫైనాన్షియల్ అసిస్టెన్స్ కొరకు ముందుకు వచ్చారని చెప్పినారు. అది కూడా తగ్గి, కేవలం 120 మాత్రమే వచ్చారని చెప్పారు. నా ఉద్దేశం ఏమిటంటే ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ద్వారా వారిని మోటివేట్ చేసి, రాష్ట్రం మరియు కేంద్ర ప్రభుత్వాల నుండి మీకు ఈ, ఈ ప్రయోజనాలు ఉన్నాయని బాగా ప్రచారం చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే మేము ఉన్నప్పుడు కూడా మదర్సా వాళ్లు మిడ్‌డే మీల్స్ కొరకు ముందుకు రాలేదు. మదర్సా బోర్డు వాళ్లని పిలిచి, మాట్లాడితే, అప్పుడు వాళ్లు ముందుకు వచ్చారు. అలాగే వాళ్లు కంప్యూటర్లు మాకు వద్దని చెప్పారు. సర్వ శిక్షా అభియాన్ టీచర్లు కూడా మాకు వద్దన్నారు. కాని మేము వారిని మోటివేట్ చేస్తూ, చేస్తూ వచ్చాము. మొత్తం 1600 స్కూల్స్‌ని మోటివేట్ చేయడం కొరకు స్పెషల్ డ్రైవ్‌గా చేపట్టవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయ నియోజకవర్గం–వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ): అధ్యక్షా, డిప్యూటి సి.ఎం.గారు చెప్పినట్లు గతంలో మదర్సాల గురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వల్లనే, ఇంతమందిని సస్పెండ్ చేయడం జరిగింది. ఆ నాడు ఎలాంటి ఇన్‌స్పెక్షను చేయకుండా, జిల్లాలో ప్రాజెక్టు ఆఫీసర్స్‌గా, డిఇఓలుగా ఎవరున్నారో వాళ్ల ద్వారానే ఫైల్ పంపడం జరుగుతుంది. మరి ఆ స్థాయి అధికారుల మీద ఏ చర్యలు తీసుకున్నారు? ఇప్పటివరకు ఎంత డబ్బు రికవరీ చేయడం జరిగింది? ఇప్పటికే ఆధార్ లింక్ పెట్టి, చాలా స్ట్రిక్టుగా, సిస్టమేటిగ్గా చేస్తున్నారు. అందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తూ, ఈ రెండు విషయాలు క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, నేను ఇంతకుముందే చెప్పాను మదర్సాలలో రిలీజియస్ ఎడ్యుకేషన్‌తో పాటు, ఫార్మల్ ఎడ్యుకేషన్ కూడా అందివ్వాలని రాష్ట్రప్రభుత్వ ఆలోచన. దాని ప్రకారం పిల్లలకు ఇంగ్లీషు, మేథమెటిక్స్, సైన్సు సబ్జక్టులను కూడా టీచ్ చేయడం జరుగుతుంది. అందుకొరకు ప్రభుత్వం విద్యా వాలంటీర్లను కూడా నియమించడం జరుగుతున్నది. ఎప్పుడైతే రాష్ట్రప్రభుత్వం సిస్టంను రెగ్యులేట్ చేసే ప్రయత్నం చేసిందో, అవకతవకలను అరికట్టే ప్రయత్నం చేసిందో, గవర్నమెంటు సపోర్టు కోసం వచ్చే మదర్సాల సంఖ్య తగ్గింది. కేవలం 122 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ఇది వాలంటరీ. వాళ్లంతట వాళ్లు దరఖాస్తు చేసుకుంటే, మనం ఇన్‌స్పెక్ట్ చేసి, ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది. కాని మనకు అప్లికేషన్ పెట్టుకోని వాళ్ల దగ్గరకు వెళ్లి, మీకు ఆర్థిక సహాయం అందిస్తాము, రండి అని అడగటానికి వీలుండదు. వాళ్లు వాలంటరీగా

వచ్చి, మేము ఈ విధంగా మదర్సాలు నడుపుతున్నాము, మా దగ్గర ఇంత మంది పిల్లలు ఉన్నారు, ఈ రకమైన మౌలిక వసతులు కల్పించాము, మీరు మాకు సపోర్టు చేయమని అడిగితే అప్పుడు మాత్రమే ప్రభుత్వం ఇన్‌స్పెక్ట్ చేసి, ఆర్థిక సహాయం అందించడానికి వీలుంటుంది.

ఇకరెండవ అంశం విద్యాశాఖలో అవినీతిని అరికట్టడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నాము. ఆధార్ లింక్‌డ్ ఎన్‌రోల్‌మెంటు చేశాము, బయో మెట్రిక్ సిస్టం పెట్టాము, అన్ని సర్వీసులను ఆన్‌లైన్ చేసే ప్రయత్నం జరుగుతున్నది. ఆ రకంగా human interference తగ్గించి, అవినీతిని విద్యాశాఖలో తగ్గించే ప్రయత్నం చేస్తున్నాము. అనేక సంస్కరణలు తీసుకురావడం జరుగుతున్నది. అయితే మదర్సాలను ప్రోత్సహించాలని రాష్ట్రప్రభుత్వం అనుకుంటున్నది. నిజాయితీగా మదర్సాలను నడిపేవాళ్లుంటే, వారిని ఎంకరేజ్ చెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అటువంటి సంస్థలు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవలసిందిగా నేను కోరుతున్నాను. ఇంతకుముందు పూల రవీందర్‌గారు చెప్పినట్లు విద్యాశాఖలో అధికారుల మీద చర్యలు చేపట్టడం జరుగుతున్నది. హైదరాబాద్ డిఇఓకు సంబంధించిన విచారణ కూడా జరుగుతున్నది. ఎవరు, ఎంత పెద్దవారున్నా, అవకతవకలకు పాల్పడినట్లు రుజువైతే ప్రభుత్వం వారిపైన చర్యలు తీసుకోవడానికి ఏ మాత్రం వెనుకాడదు అని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## జి.హెచ్.యం.సి. పరిధిలో బస్సు షెల్టర్లు

ప్రశ్న నెం 2100 (26)

శ్రీ పూల రవీందర్, ఎం.ఎల్.సి.:–గౌరవనీయులైన సమాచార సాంకేతిక, మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) హైదరాబాదు నగరంలోని అనేక బస్ షెల్టర్లు శిథిలావస్థలో ఉండి ప్రయాణికులకు ఉపయోగకరంగా లేవన్న విషయం వాస్తవమేనా?

(ఆ) వీధి విక్రయదారులు కొన్ని బస్ షెల్టర్లను ఆక్రమించుకున్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) అయితే, బస్ షెల్టర్లను సరైన రీతిలో నిర్వహించడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌ. సమాచార సాంకేతిక, మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

ఎర్రగడ్డరైతు బజార్, కూకట్‌పల్లి (శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఎదురుగా), ప్యారడైజ్ అగ్నిమాపక కేంద్రం బస్ స్టాపు (2) ల వద్ద మొత్తం నాలుగు బస్ షెల్టర్లు ఆక్రమణకు గురయ్యాయి.

(ఇ) ఆక్రమణల తొలగింపు పనిని చేపట్టడమయింది. సీటింగ్, ఫ్లోరింగ్, లైటింగు, రూఫ్ మున్నగువంటి సరైన సదుపాయాలు లేని బస్ షెల్టర్లను గుర్తించేందుకు క్షేత్ర సిబ్బంది నియతకాలిక క్షేత్ర తనిఖీలను చేస్తున్నారు. తక్షణమే లోపాలను సరిదిద్దాలని డిఫాల్టు ఏజెన్సీలను ఆదేశించడమవుతున్నది.

శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, మంత్రిగారు హైదరాబాద్ నగరంలో జిహెచ్ఎంసి పరిధిలోని రోడ్లు, తాగునీరు వంటి విషయాలలో చాలా సిస్టమాటిగ్గా చేస్తున్నందుకు వారిని నేను అభినందిస్తున్నాను. ముఖ్యంగా హైదరాబాద్‌లో జనాభా రోజురోజుకి పెరిగిపోతున్నది. సామాన్య ప్రజానీకానికి సిటీ బస్సులే ముఖ్య ప్రయాణ సాధనం. బస్సు షెల్టర్లు నేడు చాలా వరకు శిథిలమైపోయాయి. వాటిని ఆధునీకరించే ప్రయత్నం ప్రభుత్వం చేపట్టడం అభినందనీయం. వీధి విక్రయదారులు వాటిని ఆక్రమించడం జరుగుతున్నది. దాని వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు చాలా బాగున్నాయి. ఈ బస్‌షెల్టర్లను కూడా ఆధునీకరించే పనిని త్వరగా చేపట్టవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI M.S. PRABHAKAR RAO: Thank you, Chairman Sir. Sir, the Greater Hyderabad Municipal Corporation is unable to cater to the primary purpose of providing bus-shelter. May be, subject to correction, for out of 1900 bus-stands, only 900 bus-stands are equipped with bus-shelter. ఈ బస్ షెల్టర్లు కేవలం నామమాత్రంగానే ఉన్నాయిగాని, ప్రయాణికులకు ఏ మాత్రం ఉపయోగపడడం లేదు. వాణిజ్య ప్రకటనలకు ఉపయోగించుకుంటున్నారుగాని, ప్రజలకు ఉపయోగపడడం లేదు. అక్కడ బల్లలు కూడా విరిగిపోయి ఉంటాయి. బస్‌షెల్టర్లు ఎక్కువ మటుకు బెగ్గర్స్‌తో నిండిపోయి ఉన్నాయి. వారు తమ లగేజి అంతా అక్కడ పెట్టి, చాలా ఇబ్బందిపెడుతుంటారు. గతంలో మనం BOT ప్రకారం ఒప్పందం చేసుకున్నాము. జిహెచ్ఎంసి పరిధిలో ముఖ్యంగా ప్రకాష్ యాడ్స్ మరియు యూని యాడ్స్ కోట్లాది రూపాయలు గడిస్తున్నారు. వారు ఎలాంటి మెయింటెనెన్స్ కూడా చేయడం లేదు. ఇప్పుడు కొత్తగా PPP విధానంలో నిర్వహించాలనుకుంటున్నారు కాబట్టి, గతంలో

జరిగిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని, బస్టాపుల నిర్వహణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. చాలా దుర్వాసన వస్తూ ఉంటుంది. మహిళలు కూడా చాలా ఇబ్బంది పడుతుంటారు. బస్టాండ్‌ల దగ్గర టాయ్‌లెట్స్ నిర్మించే యోచన అలాగే, ఏసి చేసే ఆలోచన ఏదైనా ఉందా అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): شکریہ چیرمین صاحب! یہ بہت important question ہے، کیونکہ حیدرآباد کو international city بنانا ہم سب کا مقصد ہے۔ہم نے بھی کوشش کی۔آپ لوگ بھی اب کوشش کررہے ہیں تو ایسے وقت میں جبکہ حیدرآباد میں بس شیلٹرس یا حیدرآباد کے transport system کو کیسے سدھاریں؟ کیونکہ ایک بس کے پیچھے تین بسیں چلتی ہیں۔ابھی میں یہاں پر آل انڈیا ریڈیو کے آفیس کے پاس دیکھا کہ تین بسیں ایک ساتھ کھڑی کردے۔ہماری گاڑی پاس نہیں ہو رہی تھی۔پانچ منٹ تک ہارن بجاتے بیٹھنا پڑا۔تو اس طریقہ سے نہ RTC کوئی systematic جاری ہے،نہ passengers کو کوئی سہولت ہے،اور کچھ جگہ میٹرو ریل کا کام بیچ میں آگیا تو کچھ جگہ پرانے شیڈس ہوگئے تو RTC buses کو الگ سے ایک passage دے کر اور آٹو رکشا والوں کو کچھ الگ جگہ الاٹ کریں۔جب تک اس کو ایک سسٹم کے لئے کچھ experts کو بلا کر پوری حیدرآباد کی پلاننگ نہیں کریں گے تو یہ ٹرافک کا مسئلہ دن بہ دن خراب ہوتا جائے گا۔میں حال ہی میں ہمارے رام چندر راؤ صاحب کے پاس، آپ بھی آئے تھے چیرمین صاحب، موتہ میں جا کر آنے کے بعد مجھے تارنا کہ سے لے کر روڈ نمبر-I پر آنے کے لئے ڈیڑھ گھنٹہ لگا۔تو بیگم پیٹ پر bumper to bumper traffic ہے تو روزآنہ ایسا ہی ہو رہا ہے۔اسی لئے ہم کو اب اسمبلی میں آنے کے لئے نو بجے، یا نو بج کر پانچ منٹ کو نکلنا پڑ رہا ہے، یعنی 45 منٹ۔پہلے ہم لوگ 15-20 منٹ کے اندر یہاں پر پہنچ سکتے تھے۔تو میری آئی ٹی اور مونسپل منسٹر صاحب سے یہ گزارش ہے کہ اس کو ایک topographical plan کی طرح بنا کر کہاں کہاں ہم اس کو widening کرکے RTC buses کے لئے اور ٹرانسپورٹ کے لئے، taxi stand کے لئے اور auto stand کے لئے، ہم جب تک ان کو regularize نہیں کریں گے، حیدرآباد میں اتنی آسانی سے یہ ٹرافک کنٹرول ہونا مشکل ہے۔اس کے لئے آپ حیدرآباد کے تمام MLAs کو بلایئے، ان کے ساتھ مشورہ کیجئے، اور ان کے ساتھ experts کو بلایئے۔ٹرافک میں کام کئے ہوئے پرانے آفیسرس کو بلایئے۔یہ تمام کام کرکے حیدرآباد کو ایک اچھا traffic free movement کی طرح ایک حیدرآباد بنانے کے لئے میں سمجھتا ہوں کہ آپ کوشش کریں گے۔

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): صاحب، جیسا ابھی ہمارے ساتھی پربھاکر صاحب نے کہا کہ PPP mode میں بس شیلٹرس بنارہے ہیں، پرانے شہر میں خاص طور پر جو main roads ہیں جہاں سے بسیں جاتی ہیں، وہاں پر بہت کم بس شیلٹرس ہیں، اور جہاں پر بس شیلٹرس ہیں تو ان کا maintenance بالکل ہی نہیں ہے۔وہاں پر وہ bus shelters جا کر گندگی کا ایک مقام بن جاتا ہے۔اور وہاں پر پینے والے لوگ بیٹھتے ہیں۔تو ایسے بھی لوگ استعمال نہیں کرپاتے۔اور کئی جگہ پر RTC buses وہاں روک دی جاتی ہیں جہاں shelter نہیں ہوتا۔تو ان ساری چیزوں کو co-ordinate کرنا پڑے گا make sure that the bus stops there only. People stand under the shelter, جہاں بس شیلٹر ہے۔اور ان تمام چیزوں کو پرانے شہر میں ہم بار بار کہہ رہے ہیں کہ bus shelters کی بہت ضرورت ہے۔وہاں پر بنایئے۔وجہ یہ بتاتے ہیں کہ وہاں پر کیونکہ commercial feasibility نہیں ہوتی تو وہاں پر bus shelters نہیں دیتے۔تو یہ PPP mode میں آپ compulsory کیجئے کہ پرانے شہر میں بھی کچھ bus shelters دئے جائیں تا کہ وہاں پر بھی ٹھہرنے والے جو لوگ travel کرتے ہیں وہاں سے new city میں آتے کام کرنے کے لئے، ان کو summer میں یا rainy season میں بہت problem ہوتا ہے۔تو وہاں پر ان چیزوں کی بہت سخت ضرورت ہے۔میں سمجھتا ہوں کہ اگر ان چیزوں کو پرانے شہر میں کروایا جائے تو وہاں پر بہت کم average ہے، بسوں کے stop زیادہ ہیں، shelters بہت کم ہیں۔تو میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہوں گا کہ ذرا پرانے شہر میں بھی bus shelters کے لئے کوشش کریں۔

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, మొత్తం హైదరాబాద్ మహానగరంలో జిహెచ్ఎంసి ఏర్పడకపూర్వం ఈ బస్ షెల్టర్లన్నీ కూడా రవాణాశాఖ ఆధీనంలో ఉండేవి. జిహెచ్ఎంసి ఏర్పడిన తరువాత ఈ నిర్వహణ, నియంత్రణ జిహెచ్ఎంసికి బదిలీ చేయడం జరిగింది. ప్రస్తుతం మన నగరంలో 1183 బస్‌షెల్టర్లు ఉన్నాయి. 2008కి పూర్వం ఒక 500 బస్‌షెల్టర్లు, 2008లో మరొక 200, తరువాత 2010 లో మరికొన్ని, ఈ విధంగా వివిధ దఫాలుగా వీటి నిర్మాణం జరిగింది. నేడు మొత్తం 1183 బస్‌షెల్టర్లు ఉన్నాయి. ఇందాక గౌరవ సభ్యులు శ్రీ ప్రభాకర్‌గారు చెప్పింది వాస్తవం. బస్ షెల్టర్ల నిర్వహణ అనుకున్న స్థాయిలో లేదు. వాటిని నిర్మించడం చాలా తేలిక. వాటి నిర్వహణ చాలా కష్టమైన విషయం.

కాబట్టే జిహెచ్ఎంసిగాని, గతంలో ఉన్న ప్రభుత్వాలుగాని నిర్వహణ, సౌకర్యాలు ఏర్పాటుచేయడం కొంత కష్టతరమైన విషయం కాబట్టి ప్రైవేటు సంస్థలకు అప్పగించడం జరుగుతున్నది. ఇది కొంత శ్రమతో కూడుకున్న వ్యవహారం కాబట్టి, ఒకవైపు అడ్వర్టయిజింగ్ రైట్స్ ఇస్తూ, గతంలో పలు దఫాలుగా టెండర్లు పిలిచి, బస్‌షెల్టర్లు నిర్వహించారు. గౌరవ సభ్యులు చెప్పినట్లు వాటి నిర్వహణ సత్ఫలితాలు ఇవ్వడం లేదు అనే మాటతో నేను కూడా సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. గౌరవ ఎల్ఓపిగారు చెప్పారు ఎక్స్‌పర్ట్‌లతో చర్చించండి అని. ఈ విషయంలో మనకు Administrative Staff College of India is a great resource. మన నగరంలో వారి కార్యాలయం ఉంది. Urban Transportation గాని, Urban Economics గాని, Urban Planning or Urban Designing లోగాని అక్కడ experts ఉన్నారు. అక్కడ ప్రొఫెసర్

శ్రీనివాస చారిగారని ఉన్నారు. వారు, వారితోపాటు ASCI Director General శ్రీ పద్మనాభయ్యగారు ఉన్నారు. వారితో పాటు మేము జరిపిన చర్చల్లో నగర మేయర్‌గారు, వారి ఇంజనీరింగ్ విభాగం పాల్గొనడం జరిగింది. మన దగ్గర నుండి ఒక బృందాన్ని అధ్యయనం కొరకు ఢిల్లీకి కూడా పంపడం జరిగింది. అక్కడ బస్‌షెల్టర్లు, ఫుట్‌పాత్‌లు, పబ్లిక్ టాయ్‌లెట్లు చాలా చక్కగా నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సపోర్టుతో NDMC చాలా బాగా నడుపుతున్నది. అక్కడ ప్రభుత్వ భవనాలు ఎక్కువగా ఉన్నాయి. ఆక్రమణలు కూడా చాలా తక్కువగా ఉన్నాయి. ఢిల్లీతోపాటు, బెంగుళూరులో కూడా కొత్త ప్రయత్నాలు చేస్తున్నారంటే అక్కడికి కూడా మన దగ్గర నుండి ఒక టీంను పంపించాము. ASCI తో మనం అనునిత్యం సంప్రదిస్తూ, టెండర్లను ఫైనలైజ్ చేస్తున్నాము. మొత్తం 430 బస్ షెల్టర్లను ఆధునీకరించడానికి టెండర్లు పిలిచాము. ఐదు సంస్థలు ముందుకు వచ్చాయి. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా GHMC కి ఈ బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రభుత్వం పౌర సదుపాయాలు మెరుగుచేసే దిశలో ఉందని మనవి చేస్తున్నాను. గౌరవ ఎల్‌ఓపిగారు మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య తీవ్రతరమవుతున్నదని చెప్పారు. అది వాస్తవం. హైదరాబాద్ కూడా బెంగుళూరు వంటి మెట్రో సిటీల స్థాయిలో అభివృద్ధి చెందుతున్నది.

Mercer Report for the years 2015, 2016 and 2017 says that 'Hyderabad is the City with best quality of living'. (responding to Sri MS Prabhakar) – JLL City Momentum Index, 2017, where Hyderabad was rated 5th most dynamic City of the world, but what I am talking about, is the City with best quality of living.

వరుసగా మూడేళ్లపాటు మన హైదరాబాద్ నగరానికి ఈ గుర్తింపు లభించిందని తెలియజేసుకుంటున్నాను. అయినంత మాత్రాన మేము సంతృప్తిగా లేము. World ranking చూసుకుంటే ఎక్కడో 144వ స్థానంలో ఉన్నాము. ఆ క్రమంలో చూసినప్పుడు, భారతదేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే మనం మెరుగైన స్థితిలో ఉన్నాము. కానీ we are not happy, we are not satisfied. ఎందుకంటే International city, Global city అని మనం ఏదైతే మాట్లాడుతున్నామో, ఆ స్థాయికి చేరుకోవాలంటే చాలా కష్టపడవలసి ఉంటుంది. ఆ విషయంలో మాకు సంపూర్ణంగా అవగాహన ఉంది. ఆలోచన కూడా ఉంది. గౌరవ ఎల్‌ఓపిగారు సూచించినట్లు నగరానికి చెందిన ఎమ్మెల్యేలతో ఇప్పటికి మూడు సార్లు సమావేశాలు నిర్వహించాము.

میں ان سے گزارش بھی کیا ہوں کہ بس شیلٹرس کے لئے بھی آپ اپنے سی ڈی پی فنڈ کی طرف سے بھی تھوڑا دیں تو اچھا رہتا ہے۔ میں نے ان
سے گزارش بھی کی شہر کے MLAs کے آگے بھی آئے۔ ہم نے بھی ان میں ایک بار دو بار ملاقات کی اور ہم چیف منسٹر پارکنگ بھی کریں گے بڑھ رہے
کے ultimately, traffic planning is the ultimate solution. ہم نے پہلے 1st phase کا بھی اس سال
شروع ہو جائے گی۔ 2nd phase بھی ہم ختم کریں گے، اور ضرور میں آپ سے وعدہ کرتا ہوں کہ جہاں بھی ضرورت پڑے
BRT، جہاں ضرورت پڑے tram کے بارے میں بھی ہم لوگ سوچ رہے ہیں۔ تو جس حد تک ہو سکے ایک طرف bus
shelters کی اور دوسری طرف buses کو improve کرنے کے لئے Transport Department کے ساتھ بھی ساتھ
اور تیسری طرف traffic کے لئے بھی infrastructure کو improve کرنا ہے۔ public transportation کو
improve کرنا ہے۔ حیدرآباد کے شہریوں کے لئے جتنا بھی کام کرنا چاہئے پوری طرح سے کرنے کے لئے ہم تیار ہیں۔ اس میں ہم
experts کی advice لے رہے ہیں۔ Administrative Staff College of India,

కాబట్టి నగర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం ఏర్పాటు చేసి, వారి సలహాలు, సూచనలతోపాటు, వారి దగ్గర నుండి నిధులు కూడా తీసుకుని, ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**11.00 ఉ.** శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్. నేను మంత్రిగారితో మనవి చేసేదేమంటే – జిహెచ్‌యంసిలో ముందే నిధుల కొరత ఉంది. అయితే ఈ సంవత్సరం బడ్జెటులో జిహెచ్‌యంసికి రూ.1000కోట్లు కేటాయించడం చాలా శుభ పరిణామం. ఆర్‌టిసి కి జిహెచ్‌యంసి రూ.250కోట్లు ఇవ్వవలసి ఉంది. వాళ్లు ఈ సంవత్సరం ఆ మొత్తాన్ని ఇవ్వలేమని చెప్పినట్లుగా మేము పత్రికలలో చదివాము. గవర్నమెంటు దగ్గర పెండింగు ఉంది, మరి గవర్నమెంటు దాని మీద ఏమి నిర్ణయం తీసుకున్నదో గౌరవ సభ్యులకు తెలియజేయాలని కోరుతున్నాను. గవర్నమెంటు ఆర్టీసికి రీయింబర్స్ చేసి రోడ్ల మరమ్మత్తులు, సిటీ డెవలప్‌మెంటు చేస్తుందా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు ః అధ్యక్షా, ఈ విషయం డిమాండ్స్‌లో నేనే చెప్పాలనుకున్నాను కానీ గౌరవ యల్‌ఓపి గారు అడిగారు కాబట్టి ఇప్పుడు చెబుతున్నాను. జిహెచ్‌యంసిలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారి నేరుగా జిహెచ్‌యంసికి రూ.1000కోట్లు కేటాయించాం. హైదరాబాదు మహానగరం అన్నపుడు ఒక్క జిహెచ్‌యంసి మాత్రమే కాదు, హెచ్‌యండబ్ల్యుయస్ కూడా ఉంది, దానికి ఈ బడ్జెటులో రూ.1400కోట్లు పెట్టాం. హైదరాబాదు మహానగరంలో ఇతర సౌకర్యాలు సమకూర్చడానికి, రోడ్ల విషయంలో గతంలో జిహెచ్‌యంసి నుంచి ఒక రిక్వెస్టు వస్తే, వెంటనే రాష్ట్రప్రభుత్వం నుంచి రూ.200కోట్లు మంజూరు చేశాం. ఆరకంగా ప్రభుత్వం ఎప్పటికపుడు జిహెచ్‌యంసికి సంపూర్ణంగా అండగా నిలబడుతోంది.

ఎందుకంటే Hyderabad is an economic engine that drives the State of Telangana. హైదరాబాదు నగర జియస్‌డిపి గానీ, ఇక్కడ ఉండే పరిశ్రమలు కానీ, ఇక్కడ ఉండే ఉపాధి అవకాశాలు కానీ, ఇంకొకటి కానీ, Hyderabad is the backbone of the economic engine of Telangana State. కాబట్టి హైదరాబాదు బాగోగుల పట్ల మాకు సంపూర్ణ అవగాహన, ఆలోచన ఉంది.

ఆర్‌టిసికి సంబంధించిన విషయాన్ని యల్‌ఓపి గారు అడిగారు. కొన్ని మహానగరాలను తీసుకుంటే – ముంబైలో అక్కడ తిరిగే సిటీ బస్సులు, మొత్తం అర్బన్ ట్రాన్స్‌పోర్టేషన్‌ని ముంబై మున్సిపల్ కార్పోరేషనే నిర్వహిస్తోంది. ఆ రకమైన స్ఫూర్తితో, ఒక మహానగరంగా ఎదిగే క్రమంలో, హైదరాబాదులో ట్రాన్స్‌పోర్టు వ్యవస్థని భవిష్యత్తులో జిహెచ్‌యంసి ఆధీనంలోకి తీసుకోవాలనే ఆలోచనలో భాగంగా జిహెచ్‌యంసిని సపోర్టు చేయమని అడిగాం. గత సంవత్సరం జిహెచ్‌యంసి సపోర్టు చేసింది. ఈ సంవత్సరం ఆర్థిక ఇబ్బందులున్నాయి కాబట్టి చేయలేమని బడ్జెట్ కంటె ముందు వాళ్లు చెప్పారు. కానీ ఇప్పుడు బడ్జెటులో రూ.1000కోట్లు పెట్టాం కాబట్టి జిహెచ్‌యంసి ఏదైనా పునరాలోచన చేస్తుందేమో చూడాలి. Ultimately, it is an independent corporation run by the Mayor, దానికి పాలకమండలి ఉంది. వాళ్ల మీద మన ఆలోచనలు రుద్దడం కాదు. గవర్నమెంటు ముందుకు వచ్చి పెద్ద ఎత్తున సహాయం చేస్తోంది కాబట్టి, ఏ నిర్ణయం తీసుకుంటే అటు ఆర్‌టిసికి లాభం జరుగుతుంది, ఇటు జిహెచ్‌యంసి ఇబ్బంది లేకుండా ఉంటుందో ఆలోచించి తగిన నిర్ణయం తీసుకుంటామని గౌరవ పెద్దలకు తెలియజేస్తున్నాను.

## వరంగల్ జిల్లా, గంగదేవిపల్లిలో అభివృద్ధి

ప్రశ్న నెం.2058(27)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ:– గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

అ) వరంగల్ జిల్లా, గంగదేవిపల్లి గ్రామస్తులు గ్రామాభివృద్ధి కోసం సమిష్టిగా తమ వంతు తోడ్పాటును అందిస్తున్నారన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి? ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం ఏమిటి?

ఇ) గ్రామంలో అనుసరిస్తున్న రెండు పిట్‌ల వ్యవస్థ వినూత్నమైనదిగా దేశమంతటా ప్రశంసలు పొందిందన్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ) రాష్ట్రమంతటా ఈ విధానాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):– అ) అవునండీ

ఆ) నూటికి నూరు శాతం మద్యపాన నిషేధం, ఇంటిపన్ను వసూలు, కుటుంబ మరుగుదొడ్లు, మరుగుదొడ్ల వినియోగం, కుటుంబ నియంత్రణ(కుటుంబానికి ఇద్దరు పిల్లలు), పొదుపు బృందాలు/పథకాలలో అవగాహన, భాగస్వామ్యంతో పాటుగా పాఠశాలలో 100 శాతం విద్యార్థుల నమోదును గ్రామ పంచాయతీ సాధించింది. సర్పంచు సమర్థ నాయకత్వంలో సామాజిక భాగస్వామ్యం ద్వారా వారు దీనిని సాధించారు.

అంతేగాక వరంగల్ జిల్లా, గీసుకొండ మండలం, గంగదేవిపల్లి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులను చేపట్టడం కోసం రూ.10.00కోట్ల మొత్తానికి ప్రభుత్వం 26.8.2015 తేదీ గల ప్రణాళిక (VI) శాఖ, జీఓఆర్‌టి నెం. 419 ద్వారా పరిపాలక మంజూరును ఇచ్చి, 13.2.2016 తేదీ గల ప్రణాళిక (VI) శాఖ, జీఓఆర్‌టి నెం.91 ద్వారా సదరు మొత్తాన్ని విడుదల చేసింది.

ఇ) అవునండీ

ఈ) గంగదేవిపల్లి గ్రామ పంచాయతి యొక్క ఆదర్శప్రాయమైన పని తీరును చూసి, నేర్చుకోవడానికి రాష్ట్రంలోని ఇతర గ్రామ పంచాయతీలు అవగాహన పర్యటనలను చేపడుతున్నాయి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, గంగదేవిపల్లి గ్రామం ప్రపంచానికే ఆదర్శంగా ఉండే గ్రామం. ఒక చరిత్ర సృష్టించిన గ్రామం అది. మంత్రిగారు ముక్తసరిగా మూడు మాటలు చెప్పారు. రెండు ప్రధానమైన అంశాలు ఇందులో ఉన్నాయి. ఒకటి – రెండు గుంతల టెక్నాలజీ. ప్రపంచానికి ఆదర్శంగా ఉండే టెక్నాలజీ, అది గంగదేవిపల్లి గ్రామస్తులు చేసిన ప్రయోగం. రెండు – మానవ విసర్జితాల ద్వారా సేంద్రీయ ఎరువులు తయారు చేసిన విధానం. దీన్ని స్వయంగా ప్రధాన మంత్రి గారు ప్రశంసించిన విషయాన్ని మనం గమనించాలి. వారు తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో – ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోండి, కేవలం మన దేశానికే కాదు, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన గ్రామం గంగదేవిపల్లి అనే మాట చెప్పారు. రెండు గుంతల కార్యక్రమం ద్వారా ఇటు నీటి సమస్య పరిష్కారం అవుతుంది, అటు డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుంది. మానవ విసర్జితాలను సేంద్రీయ ఎరువుగా మారిస్తే వారి వారి పంటలకు ఆ ఎరువును వినియోగించుకోవడానికి అవకాశం ఉంది.

కొన్ని గ్రామాలలో అపోహలున్న మాట వాస్తవమే. దేశంలో ఉండే 26 రాష్ట్రాల ముఖ్య కార్యదర్శులు, స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ ... వీళ్లందరూ ఆ గ్రామాన్ని సందర్శించి, ఆ గ్రామంలో చేసిన రెండు గుంతల ప్రయోగం చూసి, ఆ గుంతల్లో ఉండే పొడిని వాసన చూసిన తర్వాత, ఏమైనా వాసన వస్తోందా, ఏ రకంగా ఉందనే విషయం చూస్తే – అది స్వచ్ఛమైన కాఫీ పొడరు వాసనలాగా ఉందని చెప్పారు. కాబట్టి ఆ ప్రయోగాన్ని దేశవ్యాప్తంగా ఆదర్శంగా తీసుకునే అవకాశం ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా ఆ గ్రామాన్ని సందర్శించాలి. రాష్ట్ర ప్రభుత్వం వెళ్లి చూడమని ప్రజలకు చెప్పడం కాదు. ప్రభుత్వపరంగా మనమే వాళ్లను ప్రతి గ్రామం నుంచి తీసుకుపోయేలా, ఆవిధంగా ప్రయోగాలు చేయడానికి ప్రోత్సహించే కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, నేను గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డి గారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. ఎందుకంటే ఈ సందేశం మొత్తం రాష్ట్రంలో ఉన్న 20వేల గ్రామాల ప్రజలకు అందేలా, అన్ని స్థాయిల్లో ఉండే ప్రజాప్రతినిధులు దీన్ని స్ఫూర్తిగా తీసుకునే విధంగా ఈ ప్రశ్న వేసినందుకు వారిని అభినందిస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ కావడానికి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలతోబాటు ఈ గంగదేవిపల్లి ప్రజలందరూ కూడా సంఘటిత శక్తిగా ఈ కార్యక్రమం చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ గ్రామం ఎందుకు ఆదర్శంగా నిలబడిందో చెప్పాలంటే, ఒక సందేశం ఏమంటే – nothing is impossible in the world for a willing mind. అంటే మనం తలచుకుంటే ఏదీ కూడా అసాధ్యం కాదని ఈ గంగదేవిపల్లి గ్రామ ప్రజల ద్వారా రుజువైంది. చాలా గొప్పగా ఉంది. ఇటీవల ప్రభుత్వపరంగా ఆ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం కోసం రూ.10కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ గ్రామ జనాభా 1352, కుటుంబాలు 406, మొత్తం ఇళ్లు 287, స్వయం సహాయక సంఘాలు 25ఉన్నాయి. నూరు శాతం అక్షరాస్యత, నూరు శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు, నూరు శాతం నల్లాలు, నూరుశాతం వీధి దీపాలు ఈ గ్రామంలో ఉన్నాయి. ఇదంతా ఎలా సాధ్యమైందంటే, ఈ మార్పు రావడానికి ప్రధాన కారణమేమంటే – గ్రామంలో ఉండే ప్రజలందరినీ భాగస్వాములుగా చేసి 24 కమిటీలను ఏర్పాటు చేశారు, ఈ కమిటీలలో మొత్తం సభ్యులు 246మంది. ఇందులో 115 మంది మహిళలు. అంటే గ్రామంలో ప్రాపర్ లీడర్‌షిప్ ఉన్న కారణంగా, కమిట్‌మెంటున్న కారణంగా ఇది సాధ్యమైంది. దీంతోబాటు ఒక ఎన్‌జీఓ కూడా సహకరించింది. దీంతో ఫలితాలు రావడం జరిగింది.

మొట్టమొదటగా చేపట్టిన క్రిటికల్ స్టెప్ ఏమంటే – గ్రామంలో లిక్కర్‌ని పూర్తిగా నిషేధించడం కోసం ఒక కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే ఎంతో కాలంగా ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. క్యాష్ తీసుకోవడానికి మనం ఏవిధంగానైతే ఎటియం కార్డును ఉపయోగిస్తామో, అదే విధంగా Any Time Water(ATM) క్రింద ఆ కార్డులను ఏర్పాటు చేయడం జరిగింది. ఏ కార్యక్రమం చేసినా పూర్తిగా పారదర్శకంగా జరిగే వాతావరణం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రశ్నకి సంబంధించి సభ ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ, ప్రజాప్రతినిధులకు చెప్పవలసిన అవసరం ఉంది కాబట్టి కొంత సమయం పడుతుంది.

అధ్యక్షా, గ్రామంలో కొన్ని కమిటీలు ఏర్పాటు చేశారు. అందులో బాల వికాస డ్రింకింగ్ వాటర్ కమిటి, శానిటేషన్ కమిటి, క్లీన్ అండ్ గ్రీన్ కమిటి, మద్య నిషేధ కమిటి, గంగ డిష్ కమిటీ అంటే కేబుల్ కమిటి, చైతన్య శిక్షణ కమిటి–ట్రెయినింగ్ కమిటి, క్రాఫ్ట్స్ పర్సన్స్ కోఆర్డినేషన్ కమిటీ అంటే సాంకేతిక పరిజ్ఞాన కమిటి, సివిల్ సప్లైస్ డిపార్టుమెంటుకి ఒక కమిటి, లోన్స్ రికవరీకి ఒక కమిటి, women problems resolving committee అంటే మహిళా సమస్యల పరిష్కారానికి ఒక కమిటి, విద్యా కమిటి, తల్లుల కమిటి, యువకుల కమిటి, రైతు కమిటి, ప్లాస్టిక్స్ వాడకుండా ప్లాస్టిక్ ప్రొహిబిషన్ కమిటి, వితంతువుల కమిటి, పెన్షన్‌దార్ల కమిటి, వికలాంగుల సంక్షేమ కమిటి, ఇంటర్నల్ ఆడిట్ కమిటి, గ్రామ ఐక్య సంఘం, ఉమెన్ డెవలప్‌మెంటు కమిటి, ఉపాధి హామీ కమిటి–నరేగా కమిటి, భారత్ నిర్మాణ్ కమిటి, కోఆర్డినేషన్ కమిటి ... ఇన్ని కమిటీల ద్వారా ఇంత మంది సభ్యులు పని చేస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ఈ కమిటీల ఏర్పాటు జరిగింది. ఈ కమిటీల ద్వారా నూరుశాతం మద్యపాన నిషేధం జరిగింది. నూరు శాతం ఇంటి పన్ను వసూలు, నూరు శాతం మరుగుదొడ్లు, నూరు శాతం కుటుంబ నియంత్రణ పొదుపు సంఘాలలో నూరు శాతం భాగస్వామ్యం అంటే ప్రతి కుటుంబం కూడా పొదుపు చేసే కార్యక్రమం, నూరు శాతం విద్య, నూరు శాతం శుద్ధిచేసిన తాగునీరు, నూరు శాతం చైల్డ్ లేబర్ ఫ్రీ, పాఠశాలల్లో నూరు శాతం విద్యార్థుల హాజరు ... గ్రామంలో ఉన్న ప్రజలందరూ కూడా – మేము చేసుకోవాలి, ఇతరులకు మేము ఆదర్శంగా ఉండాలనే తపనతో చేయడం వల్ల ఇది జరిగింది. ఈ గ్రామానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 14 అవార్డులు వచ్చాయి.

గంగదేవిపల్లితోబాటు ఇబ్రహీంపూర్, హాజీపూర్ అనే గ్రామాలు కూడా ఆదర్శ గ్రామాలుగా ఉన్నాయి. మహాత్మాగాంధీ కలలు కన్న

గ్రామ స్వరాజ్యమంటే ఈవిధంగా ఉండాలి. ప్రభుత్వపరంగా తాగునీరు, సాగునీరు అందిస్తున్నాం, అంటే బేసిక్‌గా ఉండే సమస్యలను పరిష్కరిస్తున్నాం. గ్రామ స్థాయిలో ఉండే ప్రజాప్రతినిధులే పెద్ద ఎత్తున పాల్గొంటున్న కారణంగా మిగతా సమస్యలన్నీ కూడా పరిష్కారం అవుతున్నాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లు, మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రిగారు ప్రశంసించడం జరిగింది. దేశంలో ఉండే 26 రాష్ట్రాల ప్రిన్సిపల్ సెక్రటరీలతోబాటు 86 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చి ఈ గ్రామాన్ని సందర్శించడం జరిగింది. అందుకే ఈ గ్రామాన్ని చూపించడం కోసం పంచాయతీరాజ్ శాఖ నుండి రూ.2కోట్ల నిధులు కేటాయిస్తున్నాం. ప్రతి గ్రామ సర్పంచు, ఎంపిపి, ఎంపిటిసి, జడ్‌పిటిసి లు ఈ గ్రామానికి వెళ్లి చూసేలా ఏర్పాట్లు చేస్తున్నాం. రాష్ట్రస్థాయిలో శాసనసభ్యులను కూడా తీసుకెళ్లి చూపించే కార్యక్రమం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారు పదేపదే చెబుతున్నదేమంటే – తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ కావాలంటే, అన్ని సమస్యలు పరిష్కారం కావాలంటే, ప్రజల భాగస్వామ్యంతో, ఒక సంఘటిత శక్తితో ముందుకు కదలాలని చెబుతున్నారు.

ఆ గ్రామంలో చేపట్టిన టూ పిట్స్ సిస్టం గురించి చెప్పాలి. మామూలుగా ఉండే పిట్స్ వేరు, ఈ పిట్స్ వేరు. ఇక్కడ ఉండే టూ పిట్స్‌లో ఆటోమేటిక్‌గా ట్రాన్స్‌ఫర్ అయ్యే టెక్నాలజీ ఉంది. ఒక పిట్ ఫిల్ అయిన తర్వాత సెకండ్ పిట్ వాడడం జరుగుతుంది. రెండో పిట్ నడుస్తున్నపుడు, నాలుగైదు సంవత్సరాలకు అది పూర్తి డ్రై అయిపోతుంది. మానవ విసర్జితాలకు సంబంధించి ఏదైతే నెగెటివ్ ఆలోచన చేస్తున్నారో అది జరగడం లేదు ఇక్కడ. ఏదైతే కలుషితమైన నీటిని ప్యూర్ డ్రింకింగ్ వాటర్‌గా మారుస్తామో అలాగే దీని కూడా నూరు శాతం వ్యవసాయ ఎరువుగా ఉపయోగపడే విధంగా చేస్తారు. వచ్చిన సెక్రటరీలు దాన్ని పట్టుకొని వాసన కూడా చూడడం జరిగింది. సామాన్య ప్రజలు అనుకుంటున్నట్లుగా అదేమీ చెడు వాసన ఉండదు. అందరమూ కలిసి కట్టుగా పని చేస్తే గంగదేవిపల్లిలో ఉండే వాతావరణం మూడు నాలుగు సంవత్సరాలలో అన్ని గ్రామాలలో వస్తుంది. ప్రభుత్వపరంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నాం. ఆ గ్రామాన్ని చూపించే ఏర్పాట్లు, ట్రెయినింగ్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నాం. Definitely that day will come.

## ఎస్.టి. కార్పోరేషన్ నుండి రాయితీ

ప్రశ్న నెం. 1874(28)

శ్రీ సభావత్ రాములు నాయక్, ఎమ్మెల్సీ:- గౌరవనీయులైన షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గత రెండు సంవత్సరాలుగా షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సంస్థ(ట్రైకార్) నుండి మంజూరైన రుణాల సంఖ్య, విడుదలైన సబ్సిడీ ఎంత?

ఆ) మంజూరు కోసం పెండింగులో ఉన్న దరఖాస్తుల సంఖ్య ఎంత?

ఇ) ఎప్పటిలోగా వాటిని పరిశీలించి సబ్సిడీని విడుదల చేయడమవుతుంది?

షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి శాఖామంత్రి (శ్రీ అజ్మీరా చందూలాల్):- అ) రూ.137.77 కోట్ల సబ్సిడీతో 18926 యూనిట్లను మంజూరు చేయడమైంది. అందులో, గత రెండు సంవత్సరాలలో అంటే 2014-15 మరియు 2015-16లలో 17875 మంది షెడ్యూల్డ్ తెగల లబ్ధిదారులకు రూ.129.25 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమైంది.

ఆ) అర్హతా నిబంధనల కారణంగా జిల్లా స్థాయిలో మంజూరు కోసం 1051 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి.

ఇ) నిబంధనల ప్రకారం పదిలివేయబడిన అర్హత గల కేసులను వెంటనే పరిశీలించడమవుతుంది.

శ్రీ సభావత్ రాములు నాయక్ (నామినేటెడ్) : అధ్యక్షా, మంత్రివర్యులు సమాధానం చెబుతూ – రూ.137.77 కోట్ల సబ్సిడీతో 18926 యూనిట్లను మంజూరు చేయడమైందన్నారు. 2014-15 మరియు 2015-16లలో 17875 మంది షెడ్యూల్డ్ తెగల లబ్ధిదారులకు రూ.129.25 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమైందని తెలిపారు. ఇంకా 1051 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. గత రెండు సంవత్సరాల నుండి ట్రైకార్ సంస్థకి ఛైర్మన్ లేరు. మొన్ననే ఛైర్మన్ పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగింది. నిబంధనల ప్రకారం వదిలివేయబడిన అర్హత గల కేసులను వెంటనే పరిశీలించడమవుతుందన్నారు, అంటే ఎన్ని రోజుల్లో వాటిని పరిష్కారం చేస్తారు? చాలా రోజుల నుంచీ అవి పెండింగులో ఉన్నాయి, ట్రైబల్ పిల్లలు ట్రైకార్ చుట్టూ తిరుగుతున్నారు. కాబట్టి ఒక టైమ్ బౌండ్ పెట్టుకొని, ఒక పదిహేను రోజులో, లేక నెల రోజుల్లో పరిష్కారం చేస్తారా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ అజ్మీరా చందూలాల్ : అతి త్వరలో వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## వెనుకబడిన తరగతులకు చెందిన న్యాయవాదులకు ఉపకారవేతనాలు

ప్రశ్న నెం.1859(29)

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్‌గౌడ్, ఎమ్మెల్సీ :- అటవీ మరియు బి.సి. సంక్షేమ శాఖల మంత్రి దయచేసి ఈక్రింది విషయాలు తెలిపెదరా?

అ) ప్రతి జిల్లాలో వెనుకబడిన తరగతులకు చెందిన న్యాయవాదులకు ప్రతి సంవత్సరం ఉపకారవేతనాలు మంజూరు చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయినచో, అట్టి వివరాలు, మరియు

ఇ) ఉపకారవేతన మొత్తాన్ని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

అటవీ మరియు బి.సి. సంక్షేమ శాఖల మంత్రి (శ్రీ జోగు రామన్న) :- అ) మరియు ఆ): లేదండీ.

అయితే, న్యాయ పరిపాలన పథకం క్రింద మునుపటి పది జిల్లాలలో జిల్లా 8 మంది లాయర్లు చొప్పున బిసి ట్రెయినీ అడ్వకేట్లకు మూడు సంవత్సరాల కాలానికి నెలకు రూ.1000ల ఉపకారవేతనాన్ని, మొదటి సంవత్సరంలో ఏకపర్యాయ గ్రాంటుగా పుస్తకాలు, ఫర్నిచరు కొనుగోలు నిమిత్తం రూ.6వేల మొత్తాన్ని బిసి సంక్షేమ శాఖ సమకూరుస్తున్నది.

ఇ) లేదండీ

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్‌గౌడ్ (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ఇది చక్కటి కార్యక్రమం. ఎందుకంటే లా డిగ్రీ పాసై ప్రాక్టీసు ప్రారంభించాలనుకుంటున్న వెనుకబడిన తరగతుల వారు ఎవరైతే ఉన్నారో వారికి మూడు సంవత్సరాల పాటు నెలకి రూ.1000లు ఉపకార వేతనంగా ఇస్తున్నారు.

**11.20 ఉ.** అధ్యక్షా, నాకు తెలిసి బడ్జెట్‌లో వారికి రూ.50లక్షలు పెట్టినట్లుంది, దానిని కోటి రూపాయలకు పెంచాలని కోరుతున్నాను. అదేవిధంగా రూ.6వేలల్లో పుస్తకాలు గానీ, ఫర్నిచర్ గానీ ఏమీ రాదు కాబట్టి, దానిని రూ.15వేలుగా చేయాలని కోరుతున్నాను. మొన్న పెట్టిన బడ్జెట్‌లో లాయర్లకి రూ.100కోట్లు కేటాయించడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో లాయర్లు చాలా చురుకైన పాత్ర పోషించారు. కాబట్టి, వారికి పారితోషికం పెంచితే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రామచంద్ర రావు (పట్టభద్రుల నియోజకవర్గం-మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) : అధ్యక్షా, యు.పి.ఏ. ప్రభుత్వంలో Rajiv Gandhi Abhivakta Shikshan Yojana అని అడ్వకేట్స్‌కి శిక్షణా కార్యక్రమం ఒకటి పెట్టారు. దాంట్లో రూ.20లక్షలు కేటాయించి మొఫిసిల్ ఏరియాలో ఉన్నటువంటి backward classes అడ్వకేట్స్‌కి ల్యాప్‌టాప్, బుక్స్ ఇచ్చి సల్సార్ అధ్యాపకులతో శిక్షణను ఇప్పించేవారు. అటువంటి మాదిరిగానే రాష్ట్రస్థాయిలో కూడా ముఖ్యంగా మొఫిసిల్ ఏరియాలో డ్రాపవుట్స్ ఎక్కువగా ఉంటారు. కాబట్టి, వారికి శిక్షణను ఇచ్చే కార్యక్రమం చేస్తూ స్కాలర్‌షిప్‌ని కూడా పెంచాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ గంగాధర్ గౌడ్ గారు మాట్లాడుతూ, ఏదైతే సంవత్సరానికి వెయ్యి రూపాయలు ఇచ్చేటువంటి కార్యక్రమం ఉందో దానిని పెంచాలని సూచించడం జరిగింది. గతంలో పది జిల్లాలకి 80మందిని తీసుకొని ఒక్కొక్క జిల్లాకి 8మంది చొప్పున రూ.8.10లక్షలు ఇవ్వడం జరిగింది. కానీ, ఈసారి దానిని 2017-18 బడ్జెట్‌లో రూ.50లక్షలుగా పెంచడం జరిగింది. వారు అడిగినట్లుగా రూ.1,000/- ఇచ్చేదానిని పెంచేందుకు కూడా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ ఎన్.రామచంద్ర రావు గారు అడిగిన అంశాన్ని కూడా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

## హై వోల్టేజ్ డైరెక్ట్ కరెంట్ (హెచ్.వి.డి.సి.) పథకం యొక్క పురోగతి

ప్రశ్న నెం.1910(30)

సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కామారెడ్డి జిల్లా, మాచరెడ్డి మండలానికి హై ఓల్టేజీ డైరెక్టు కరెంటు (హెచ్‌విడిసి) పథకాన్ని మంజూరు చేయడమయిందా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

ఇ) ప్రాజెక్టు అంచనా వ్యయం ఎంత ; విద్యుత్ ట్రాన్స్‌మిషన్ లైన్లను ఎప్పటిలోగా నిర్వహణలోకి తీసుకురావడమవుతుంది?

గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్‌రెడ్డి):- అ) అవునండీ.

ఆ) అధిక ఓల్టేజీ పంపిణీ వ్యవస్థ (హెచ్‌విడిఎస్) పథకం క్రింద 11(పదకొండు) 33/11 కెవి సబ్‌స్టేషన్లలోని, 23(ఇరవై మూడు) 11కెవి ఫీడర్లలోని పనులను

నిర్వహించడమయింది. 9283 వ్యవసాయ సర్వీసులు అధిక ఓల్టేజీ పంపిణీ వ్యవస్థ (హెచ్‌విడిఎస్)లోకి మార్చడమయింది.

ఇ) ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.32.43కోట్లు. 2013లోనే అన్ని పనులను ప్రారంభించి, పూర్తి చేయడమయింది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ఇచ్చినటువంటి సమాధానం అసంపూర్తిగా ఉంది. గతంలో లో ఓల్టేజీ వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయనే ఉద్దేశంతో, ఎక్కడా ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోవద్దనే ఉద్దేశంతో నేను ఇంధన శాఖ మంత్రిగా ఉన్నాను. అప్పుడు 2008వ సంవత్సరంలో ఇప్పుడున్నటువంటి కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలాన్ని ఒక మోడల్‌గా తీసుకొని ఈ మండలంలో ఈ High Voltage Distribution System(HVDS)ని మొత్తం రూ.35,000కోట్లతో ప్రారంభించడం జరిగింది. ఈ పథకం పూర్తి అయిందని ప్రభుత్వం అంటుంది. కానీ, నాకున్న సమాచారం ప్రకారం ఇంకా పూర్తి కాలేదు, కొంత మిగిలిపోయింది. కాబట్టి, ఇలాంటి పథకాన్ని తెలంగాణ రాష్ట్రం మొత్తానికి వర్తింపజేస్తే, విద్యుత్తు సేవింగ్ అవుతుంది, విద్యుత్ అంతరాలు రావు. ఎవరైనా ఇల్లీగల్‌గా కనెక్షన్ తీసుకోవాలన్నా తీసుకోవడానికి వీలులేదు. ట్రాన్స్‌మిషన్ లాసెస్ కూడా 11, 12శాతం వరకు తగ్గిపోయే అవకాశం ఉంది. ఈ పథకంపై ప్రభుత్వం examine చేసిందని అనుకుంటున్నాను. దాని రిజల్టు ఏమి వచ్చిందో నాకు తెలియదు. ఈ పథకాన్ని తెలంగాణ మొత్తానికి వర్తింపజేస్తున్నారా? వర్తింపజేస్తే దానిని ఎన్ని సంవత్సరాల్లో పూర్తి చేస్తారు. దానికి బడ్జెట్ ఎంత కేటాయించాలో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి : అధ్యక్షా, వాస్తవంగా ఈ పథకాన్ని వారు 2013వ సంవత్సరంలో రూ.32,000కోట్లతో ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా వారు ఏదైతే 9,283 అగ్రికల్చరల్ సర్వీసెస్‌లో తీసుకున్నారో అవి మొత్తం పూర్తి అయ్యాయి, ఇంకా మూడు గ్రామాలు మిగిలిపోయాయి. అప్పుడు తీసుకున్న పథకంలో ఈ మూడు గ్రామాలు ఎందుకో కవర్ కాలేదు. భవానిపేట ఫీడర్‌లో 650 కనెక్షన్స్, బంజపల్లి ఫీడర్ లో సోమపల్లి సబ్‌స్టేషన్ నుండి 230 కనెక్షన్స్, రెడ్డిపేట ఫీడర్ నుండి 620 కనెక్షన్స్ మాత్రం మిగిలిపోయాయి. ఆ స్కీమ్‌లో ఎందుకో మిస్ అయ్యాయి. ఈ మూడు గ్రామాలు కూడా ఇప్పుడు వేరే స్కీమ్‌లో కవర్ అవుతున్నాయి, ఇవి ఏప్రిల్‌లో ఫైనల్ కాబోతున్నాయి.

గౌరవ సభ్యులు చెప్పినట్లుగా లో ఓల్టేజీ సమస్యను అధిగమించడమే కాకుండా, లైన్ లాసెస్ తగ్గించడానికి కూడా అది ఉపయోగపడుతోందని తీసుకున్న కార్యక్రమం. వాస్తవానికి వారు తీసుకున్నప్పుడు నిజామాబాద్ జిల్లాలోని మాచారెడ్డి మండలంతోపాటుగా కరీంనగర్ జిల్లాలో కూడా కొంత ప్రాంతాన్ని తీసుకోవడం జరిగింది. తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే 9,631 సర్వీసెస్‌ని, రూ.365కోట్లతో హెచ్‌విడిఎస్ పరిధిలో చేశాం. అదేవిధంగా ఇప్పుడు జైకా సహాయంతో 1,78,893 అగ్రికల్చర్ సర్వీసెస్‌కి, అదేవిధంగా Rural Electricity Corporation(REC) సహాయంతో 4,67,904 సర్వీసెస్‌ని చేయాలనే ప్రణాళిక చేయడం జరిగింది. SPDCL పరిధిలో 285 ఫీడర్స్‌ని 59,681 సర్వీసెస్‌ని చేయడం కొరకు వ్యవసాయానివి 1,96,062 సర్వీసెస్ కొరకు రూ.748కోట్లతోని ఇప్పుడు 63 పనులు ప్రారంభించాం. అట్లాగే NPDCL పరిధిలో 65 పనులు ప్రారంభించడం జరిగింది. అయితే మొత్తం 17లక్షల వ్యవసాయ సర్వీసెస్‌లని ఈ స్కీం క్రిందకు తీసుకురావాలంటే దాదాపుగా రూ.8,500కోట్లు అవసరం అవుతుంది. దానికి ప్రపోజల్స్ కూడా తయారు చేయడం జరిగింది. ఇంత ఎక్కువ నిధులతో కూడుకున్నది కాబట్టి, నెమ్మదిగా ఫేజ్‌ల వారీగా చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన కూడా నాణ్యమైన విద్యుత్తు అన్ని రకాల వినియోగదారులకి వీలైనంత మేరకు అందించాలని ఉంది. గౌరవ సభ్యులు అడిగినట్లుగా విడతల వారిగా తప్పకుండా మొత్తం కూడా పూర్తి చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదని గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గతంలో యు.పి.ఏ.–1, యు.పి.ఏ.–2 సమయంలో రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుత్ కరణ్ యోజన కార్యక్రమంలో భాగంగా కేంద్రం నుండి రూ.800కోట్లు తీసుకువచ్చాం. కాబట్టి, ఈ ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వంతో కొన్ని ప్రయత్నాలు చేసి గ్రాంట్ రూపంలో నిధులు పొందితే పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేసేందుకు అవకాశం ఉంటుంది. కానీ, మన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుండే ఈ పనులన్నీ జరగాలంటే కష్టం. ఇప్పటికే డిస్కంమీద రూ.9,500కోట్లు అప్పులున్నాయి. వాటిని ఇప్పుడు ప్రజల మీద వేస్తారా? ఎక్కడినుండి మీట్ అవుతారనేది ప్రభుత్వం వద్ద క్లారిటీ లేదు. అందుగురించి కేంద్ర ప్రభుత్వం నుండి ఏ, ఏ పథకాల ద్వారా మన రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు పొందే అవకాశం ఉంటుందో ఆలోచన చేసుకొని కేంద్రం నుండి లోన్ ద్వారా కాకుండా గ్రాంట్ రూపంలో నిధులు పొంది ఇలాంటి స్కీమ్స్‌కి ఖర్చు పెడితే బాగుంటుందని నాకున్న అనుభవంతో మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఈ హై ఓల్టేజీ వైర్లు రైతుల వ్యవసాయ భూముల నుండి పోతున్నాయని కొన్ని కంప్లయింట్స్ వచ్చాయి. రైతులకి ఇచ్చేటువంటి కొన్ని పెండింగ్ బిల్స్ కూడా ఉన్నాయి. ఈ విషయంలో తమరికి ప్రత్యేక అంశం మీద కూడా రిక్వెస్ట్ చేశాను. కాబట్టి, పెండింగ్ బిల్స్‌ని క్లియర్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు చేసిన సూచన బాగానే ఉంది. కానీ, హెచ్‌విడిఎస్‌కి గ్రాంట్స్ ఎక్కడా కూడా ఇవ్వలేదు. తప్పకుండా వాటి కొరకు లోన్స్‌కి వెళ్లాల్సిందే. అదేవిధంగా గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు బిల్స్ పెండింగ్‌లో ఉన్నాయని అంటున్నారు. అది ఎవరికీ, ఏమిటనేది కొంత క్లారిటీతో చెబితే దానిని కూడా పరిశీలిస్తామని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను. కాకపోతే గౌరవ ఎల్.ఓ.పి. గారు అన్నట్లుగా కేంద్రం నుండి నిధులు సాధించేందుకు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడినుండి నిధులు పొందేందుకు రాష్ట్రప్రభుత్వం తరపున తప్పకుండా ప్రయత్నం చేస్తామని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా కేంద్రం నుండి సాధించే నిధుల విషయంలో మంత్రులందరూ, ఎంపీలందరూ దృష్టి సారించాలని కూడా చెప్పారు. ఆవిధంగానే ముందుకు వెళ్తున్నామని తెలియజేస్తున్నాను.

## II. సభా కార్యక్రమాలు

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు ప్రత్యేక ప్రస్తావనలు.

### 1. ప్రత్యేక ప్రస్తావనలు

A) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఈ సంవత్సరం ఎం.బి.సి.లకు అంటే గ్రామాల్లోని మంగలి, చాకలి మొదలైనటువంటి కులాల వారికి బడ్జెట్‌లో ప్రత్యేకంగా కేటాయింపులు చేసి వారి ఆర్థికాభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కానీ, పట్టణాల్లో మంగలి వృత్తి చేసే వారు బార్బర్ షాపు పెట్టుకుంటున్నారు. వారు ఆ షాపు కొరకు ఉపయోగించుకుంటున్న విద్యుత్ బిల్లులని కమర్షియల్ టారిఫ్‌లో వసూలు చేస్తున్నారు. కాబట్టి గృహావసరాలకు ఉపయోగించుకుంటున్న టారిఫ్‌లోనే వారినుండి విద్యుత్ బిల్లులను వసూలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

B) శ్రీ పురాణం సతీష్ కుమార్ (స్థానిక సంస్థలు – ఆదిలాబాద్) : అధ్యక్షా, టిఎస్ మోడల్ స్కూల్స్‌లో teaching, non-teaching staff పని చేస్తున్నారు. వారు గంటకు రూ.75/– చొప్పున మ్యాగ్జిమమ్ నెలకి మొత్తానికి రూ.7500/– నుండి రూ.8500/– వేతనాలతో పని చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఒక్క టిఎస్ మోడల్ స్కూల్స్ తప్పించి దాదాపు అందరికీ వేతనాలు పెంచడం జరిగింది. ఈ టిఎస్ మోడల్‌స్కూల్స్‌లో పని చేస్తున్నటువంటి టి.జి.టి., పి.జి.టి. మరియు ఇతర సిబ్బందికి వేతనాలు పెంచితే వారికి న్యాయం చేసిన వారం అవుతామని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

C) శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం కొరకు 1969వ సంవత్సరం నుండి మొదలుకొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొనే వరకు కూడా మనం ఇందిరా పార్కు వద్ద ఉన్నటువంటి ధర్నా చౌక్‌లో ధర్నాలు చేపట్టడం జరిగింది. తమరు కూడా ఎన్.జి.ఓ. నాయకులుగా అక్కడ చాలా ధర్నాలు చేయడం జరిగింది. కాబట్టి ఇందిరాపార్కు వద్ద ఉన్నటువంటి ధర్నా చౌక్‌ని అక్కడినుండి తరలించకుండా కావాలంటే ఇంకా ఏవైనా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, గతంలో ముఖ్యమంత్రిగా పని చేసినటువంటి గౌరవనీయులు శ్రీ టి. అంజయ్య గారు ప్రజలు వారి, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవచ్చనే ఉద్దేశంతో ధర్నాలు చేసుకునేందుకు ఇందిరా పార్కు వద్ద ప్రభుత్వం తరపున ఒక ధర్నా చౌక్‌ని ఏర్పాటు చేయడంజరిగింది. వివిధ పార్టీలు గానీ, వివిధ సంస్థలు గానీ, ఎవరైనా వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవచ్చనే ఆలోచనతో ఆ ధర్నా చౌక్ ఏర్పాటు చేయడం జరిగింది. కానీ, అకస్మాత్తుగా దానిని ఎత్తివేసి బాలానగర్‌లో గానీ, కూకట్‌పల్లిలో గానీ పెడతామని ప్రభుత్వం అంటోంది. అది మంచి పని కాదు. దానిని అక్కడ ఎందుకు ఏర్పాటు చేశారంటే శాసనసభ సమావేశాలు జరిగేటప్పుడు వారి సమస్యలు అసెంబ్లీ దృష్టికి తీసుకుపోయేందుకు గానీ, సచివాలయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఉంటారు కాబట్టి, వారి దృష్టికి తీసుకుపోవచ్చనే ఆలోచనతో అక్కడ ఆ ధర్నా చౌక్ ఏర్పాటు చేయడం జరిగింది.

మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు మన సభలో మాట్లాడుతూ, ముస్లింలకి 12 శాతం రిజర్వేషన్ సాధించేందుకు ఢిల్లీలో ఉన్నటువంటి జంతర్–మంతర్ వద్ద ధర్నా అయినా చేపడతామన్నారు. ఆ జంతర్–మంతర్ పార్లమెంటుకే ప్రక్కనే ఢిల్లీ నగరం మధ్యలో ఉంటుంది. లండన్‌లో కూడా వారి వాయిస్ వినిపించేందుకు ఒక అవకాశం ఉంది. కాబట్టి ధర్నాచౌక్ తరలించడం డెమోక్రసీకి హానీ అని తెలియజేస్తున్నాను.

یہ جمہوریت کا دن دوالے قتلہ عام ہو رہا ہے اس کو کانسل کرے اس کومت کیجئے-

D) శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, నగరంలో ఈరోజు ఒక పోలీస్ స్టేషన్‌లో ACP పైన ఫిర్యాదు చేశారు. ACP గారు Objectionable messages పంపించారని ఫిర్యాదు చేశారు. ఏమంటే-. పోలీస్ శాఖలో ఒకవాట్సప్ క్రియేట్ చేయడం జరిగింది. ఈ వాట్సప్ గ్రూప్‌లో క్రిందనుండి ఉన్నతాధికారుల వరకు అందరూ కూడా ఉన్నారు. ఈ వాట్సప్ కూడా అధికారికంగా ఏమైనా మెస్సేజులు పెట్టుకోవడానికి మాత్రమే ఏర్పాటు చేశారు. కానీ, దాంట్లో ఎసిపి గారు ఒక Objectionable remark ఏమి పెట్టారంటే, "Reservations destroy the country and bury the talent in India". This is the message put by the Assistant Commissioner of Police in Hyderabad City against the reservations. It is nothing but humiliating and insulting the Indian Constitution. Therefore, I request the Government to book a suo moto case against the ACP for having misused the official/departmental Whats App. అధికారికంగా ఉన్నటువంటి ఇటువంటి వాట్సప్‌లో ఒకరెస్పాన్సిబిల్ పోలీస్ అధికారి ఇలా మెస్సేజ్ చేస్తే there is every possibility of increasing hatred. కాబట్టి, ప్రభుత్వం సూమోటోగా కేసు బుక్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

SRI KADIAM SRIHARI: If it is true, it is highly objectionable and the points raised by the Hon'ble Member will be examined and appropriate action would be taken-up.

2. వాయిదా ప్రతిపాదన :

11.40 ఉ. మిస్టర్ ఛైర్మన్ : తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలలో గత రెండు రోజులుగా అకాల భారీ వర్షాలు, వడగళ్ల వానలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజా జీవనం అతలాకుతలమయింది. అమ్మకానికి సిద్ధంగా ఉంచిన వ్యవసాయోత్పత్తులు తడిసిపోయి, మామిడికాయలు రాలిపోయి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది. అదేవిధంగా వేల సంఖ్యలో గొర్రెలు చనిపోయాయి. కావున సభను వాయిదా వేసి వెంటనే చర్చించాలని శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మరియు ఇతర సభ్యులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

## III. 2017-18 సంవత్సరపు వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్)పై చర్చ (కొనసాగింపు)

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, పేదోళ్ల పెద్దన్న, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారి నేతృత్వంలో, అనేక కష్టాలను, నష్టాలను, పేదరికాన్ని అనుభవించి వచ్చి ఇవ్వాళ ఆర్థిక శాఖ మంత్రిగా కొనసాగుతున్నటువంటి శ్రీ ఈటల రాజేందర్ గారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌పై మాట్లాడే అవకాశాన్ని కల్పించినందుకు తమరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మొదటి సంవత్సరానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం 2015-2016 సంవత్సరానికి రూ.97,928 కోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెట్టింది. 2016-17 సంవత్సరానికి రూ.1,12,101 కోట్లు బడ్జెట్‌లో ప్రవేశ పెట్టింది. ఈ సంవత్సరం రూ.1,49,646 కోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం జరిగింది.

అధ్యక్షా, ప్రధానంగా ఈ సభ దృష్టికి ఒక విషయాన్ని తీసుకు వస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ సభ్యులు, ప్రతిపక్ష పార్టీ సభ్యులు, అదేవిధంగా చాలా కాలంగా పార్టీలలో సీనియర్స్‌గా పనిచేస్తున్న చాలా మంది మిత్రులు ఇక్కడ ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ.10,000 కోట్లకు మించి తెలంగాణ ప్రాంతానికి ఖర్చు పెట్టిన దాఖలాలు లేవు. ఆనాడు రూ.10,000 కోట్లకు మించి ఎన్నడూ దాటలేదు. అటువంటి పరిస్థితుల్లో తెలంగాణ వచ్చిన తరువాత జీరోతో ప్రారంభమైందని ఇక్కడ ఉన్నటువంటి సభ్యులకైనా, ఎవరికైనా తెలియనిది కాదు.

జీరోతో 2014 జూన్ నుండి ప్రారంభమైంది. నిజానికి దేశం మొత్తంలో అతి చిన్న వయసు ఉన్న రాష్ట్రం ఏదైనా ఉన్నదంటే, అది తెలంగాణ రాష్ట్రం. పసిగుడ్డు లాంటిది. 42 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన వాళ్లు, 17 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పాలించిన వాళ్లు మాట్లాడిందే మాటగా బడ్జెట్ ఎప్పుడు ప్రవేశపెట్టినా పాత సీసాలో కొత్త సారా, కొత్త సీసాలో పాత సారాలాగా, ఇది పెట్టుబడి బడ్జెట్, ఇంకో బడ్జెట్ అని రిపీటెడ్‌గా మాట్లాడుతున్నారు. నిజానికి ఈ బడ్జెట్‌లో ఉన్నటువంటి అంశాలు ఏమిటి, ఈ అంశాల్లో మనం అర్థం చేసుకోవలసినటువంటి విషయాలు ఏమి ఉన్నాయి, అందరం కలిసికట్టుగా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో జరగాల్సినటువంటి అభివృద్ధి ఏమిటి, అభివృద్ధి ఏ వైపు పోతోంది, పురోగమనమా, తిరోగమనమా అని ఆలోచన చేయకుండా వెంటనే ఈ రెండున్నర సంవత్సరాలకే పదవి విరహ వేదనతో ప్రతిపక్ష పార్టీ సభ్యులున్నారు.

వారు 58 సంవత్సరాలుగా ఈ రాష్ట్రాన్ని బాగా అభివృద్ధి చేసినట్లు, ఈ రెండున్నర సంవత్సరాలలో ఈ ప్రభుత్వం చేయనట్లుగా మాట్లాడుతున్నారు. బడ్జెట్ కాకముందుకే మైకుల ముందుకు వచ్చి, ఇది క్యాపిటలిస్టుల బడ్జెట్, ఫలానా వాళ్ల బడ్జెట్ అని మాట్లాడుతున్నారు. వీళ్లకు దక్షత లేదు, అడ్మినిస్ట్రేషన్ చేసుకోలేని వాళ్లు, తెలంగాణ వచ్చినట్లయితే తీవ్రవాదులు పెరుగుతారు, హైదరాబాద్‌లో మతకల్లోలాలు జరుగుతాయని అన్నారు.

తెలంగాణ వచ్చి రెండున్నర సంవత్సరాలవుతుంది. ఈ రాష్ట్రంలో మతకల్లోలాలు ఎక్కడ జరిగాయి, తీవ్రవాదులు ఎక్కడ పెరిగారు,

ఎంత వరకు శాంతిభద్రతలు కొనసాగుతున్నాయో మనం చాలా స్పష్టంగా చూస్తున్నాం. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి వారు అపహాస్యం చేసినటువంటి విషయాన్ని తమరికి స్పష్టంగా గుర్తు చేసే ప్రయత్నం చేస్తున్నాను. ఆరోజు వారు కూడా ఆ పార్టీలో ఉన్నారు కాబట్టి ఆ పార్టీకి సంబంధించిన ముఖ్యమంత్రి గారి ఏలుబడిలో ఉన్నారు కాబట్టి తమరి దృష్టికి తీసుకొస్తున్నాను.

నేను చెప్పేది ఏమిటంటే, ఈ రెండున్నర సంవత్సరాలలో పురోగమనమవుతున్న అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని, ఈ అభివృద్ధిలో మేము కూడా పాలు పంచుకొని, భవిష్యత్తు తరాలకు తెలంగాణ రాష్ట్రం ఒక గొప్ప అభివృద్ధి సూచికగా ఉంటుందనే భావన కల్పించాలి. కానీ, ప్రతి రోజు విమర్శలు చేస్తున్నారు. ఈరోజు ప్రజల దీవెనలతో, ప్రజల ఆశీర్వాదంతో ఒక సామాజిక కార్యకర్తగా పని చేసినటువంటి శ్రీ కెసిఆర్ గారు, ఆనాడు ఉద్యమాలు చేసి, ఆ తర్వాత ప్రజలు ఎన్నుకోబడిన ముఖ్యమంత్రిగా ఉన్నారు.

నిజానికి ఈ రాష్ట్రంలో పనులు కసితో జరుగుతున్నాయి. కసితో అనే మాట ఎందుకు అంటున్నానంటే, ఆనాడు ఉద్యమం చేస్తున్న కాలంలో మేము కెసిఆర్ గారితో రోజు 12 నుండి 14 గంటలు ఉంటున్న సమయంలో, తమరు కూడా టిఎన్‌జిఓ నాయకుడుగా 6,7 సంవత్సరాలలో రోజు 8 నుండి 10 గంటలు గడిపిన సందర్భాలను ప్రత్యక్షంగా చూశాం. మన కెసిఆర్ గారు ఆ సమయంలో ఒక వైపు ఉద్యమం చేసుకుంటూ, తెలంగాణ రాష్ట్రం కావాలని కోరుకుంటూ, మరో వైపు తెలంగాణ వస్తే ఏమి చేయాలనే ముందు చూపుతో ఆరోజే ఆలోచన చేయడం జరిగింది.

నిజానికి ఇవన్నీ ఆలోచనలు జరుగుతుంటే, నవ్వుకున్న వాళ్లు, అపనమ్మకం ఉన్నటువంటి వాళ్లు ఉన్నారు. తెలంగాణ రాదుగాని, ఇదంతా ఎందుకు, పిల్ల పుట్టక ముందే కుల్ల కుట్టుడు ఎందుకనే మాట మాట్లాడినటువంటి వారు ఉన్నారు. కానీ కెసిఆర్ గారు మొన్న సభలో మాట్లాడుతూ, ఎవరికీ విశ్వాసం లేకపోయినా, నాకు విశ్వాసముందనే మాటను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కాబట్టి రాష్ట్రం వచ్చుడు ఖాయం అని గౌరవ కెసిఆర్ గారు ఆనాడే ప్రణాళికలు సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి కాగానే వెంటనే ఆ ప్రణాళికలను అమలు చేసే ప్రయత్నం చేస్తున్నారు.

అధ్యక్షా, ఈ రాష్ట్రాన్ని రొటీన్‌గా మూస పద్ధతిలో జరిగే పరిపాలనగా చూడవద్దు. ఈ దేశంలో ఏర్పడినటువంటి రాష్ట్రాలు వేరు, తెగించి, కొట్లాడి, కేంద్రాన్ని మెడలు వంచి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం వేరు. కాబట్టి ఈ రాష్ట్రంలో పరిపాలన జరుగుతున్న సమయంలో, సహకరించాల్సింది పోయి, రోజు విమర్శిస్తున్నారు.

డా. బి. ఆర్. అంబేడ్కర్ గారు ఒక మాట అన్నారు. 'దేశం అభివృద్ధి చెందడమంటే, అద్దాల మేడలు, రంగుల గోడలు కాదని, సామాన్య పౌరుడు ఆర్థికంగా బలపడటమే దేశ అభివృద్ధి' అని డా. బి. ఆర్. అంబేడ్కర్ గారు చెప్పిన మాటను తమరికి గుర్తు చేస్తున్నాను.

ఈరోజు అభివృద్ధి అంటే హైదరాబాద్ ఒక్కటే కాదు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో రెండు రోడ్లు వేయడం మాత్రమే కాదు అధ్యక్షా. అభివృద్ధి అంటే, హైదరాబాద్ నగరంతోపాటు, పల్లెలన్నీ అభివృద్ధి వైపు పోవాలి, పల్లెల్లో కులవృత్తులు పోగొట్టుకున్న వారు తిరిగి అభివృద్ధిలోకి రావాలనే కృతనిశ్చయంతో ఇవ్వాళ ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. దాంట్లో భాగంగానే ఈరోజు రూ.1,49,646 కోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెట్టిందంటే అభినందించాలి తప్ప, దాన్ని కూడా విమర్శించుకుంటూ పోతే ఈ ప్రపంచంలో వారు విమర్శించనిది ఇంకా ఏది ఉండదనే విషయం చాలా స్పష్టంగా అర్థమయింది. మన తెలంగాణ రాష్ట్రం నష్టపోయింది ఎక్కడా అంటే, నీటిపారుదల రంగాన్ని విస్మరించిన గత ప్రభుత్వాల పుణ్యమా అని, అసలు నీటిపారుదల రంగమంటేనే అదొక తెలంగాణ ప్రాంతానికి శాపంగా, ఆంధ్ర ప్రాంతంలోనేమో కాళ్లు అడ్డం పెడితే కాలువలు పారుతాయి. కానీ తెలంగాణ ప్రాంతంలోనేమో రైతు టెంకాయి పట్టుకొని లేదా తంగేడు కర్రను పట్టుకొని, లేకపోతే ఏదో ఒక పద్ధతిలో జియాలజిస్టులకు చూపించుకోవాలి. బోరు వేయించుకోవాలి, తరువాత నీరు పడుతుందో, పడదో తెలియదు. కరెంటు తీసుకోవాలి, ఆ తరువాత కరెంటు ఉంటుందో, ఉండదో తెలియదు. ఆనాడు అదీ పరిస్థితి.

కానీ, ఇవ్వాళ తెలంగాణ ప్రాంతంలో కోటి ఎకరాలకు నీళ్లు ఉండాలనే కృతనిశ్చయంతో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు దాంట్లో భాగంగా జలయజ్ఞం చేస్తున్నారు. కాళేశ్వరం నుండి సుందిళ్ల అన్నారం ద్వారా, అలాగే కొండ పోచమ్మ ప్రాజెక్టు, గంగుమల్ల రిజర్వాయర్ ఈ విధంగా అన్ని రిజర్వాయర్లను నింపుకుంటూ, కృష్ణానదిలో మనకు హక్కు ఉన్నటువంటి ప్రతి నీటి బొట్టును పాలమూరు రంగారెడ్డి ద్వారా వినియోగించుకుంటూ, డిండి ద్వారా వెనుకబాటుకు గురవుతున్న గ్రామాలు, మండలాలు, వ్యవసాయానికి యోగ్యంగా ఉండి దూరంగా ఉన్నటువంటి భూములను సుభిక్షం చేయాలనే ఆలోచనతో మన ముఖ్యమంత్రిగారు పని చేస్తున్నారు.

ఇవ్వాళ వ్యవసాయం అనే మాటను చెప్పినప్పుడు ఒక విషయం గుర్తుకొస్తుంది అధ్యక్షా. ఒక సందర్భంలో 2002 జూన్ నెలలో కెసిఆర్ గారితోపాటు మా బృందం ఆలంపూర్ నుండి గద్వాల్ వరకు దాదాపు 80 కిలోమీటర్లు పాదయాత్ర చేసుకుంటూ ఎర్రటి ఎండలో నడుచుకుంటూ వెళుతున్నప్పుడు ఒక చెలకలో ఆముదం పంట

పని చేస్తున్నటువంటి కూలీల దగ్గరకు వెళ్లడం జరిగింది. కెసిఆర్ గారు ఒక నిమిషం వారి దగ్గర కూర్చోని 'అమ్మ మీ టిఫిన్ బాక్స్ ఇవ్వమని' అడిగితే, ఆమె ఇచ్చిన బాక్సులో తెల్ల అన్నం, కారంపొడి మాత్రమే ఉంది. నూనె కూడా లేదు అధ్యక్షా. ఇది ఎలా తింటున్నారమ్మా అని అడిగితే, మా పరిస్థితి ఇదే సార్, ఇంతకంటే గొప్పగా ఏమీలేదని చెప్పడం జరిగింది. ఆ మాట చెప్పగానే సార్ ఆశ్చర్యపోయారు. మీరు ఎర్రటి ఎండలో పనిచేస్తున్నారు కదా, మీకు రోజుకు ఎంత ఇస్తున్నారమ్మా అని వారు అడిగితే, మాకు రోజుకు రూ.15/- లే అని చెప్పడం జరిగింది. ఆ మాట చెప్పగానే వారికి కళ్లలో నీళ్లు వచ్చాయి. ఈ దేశంలో ఎక్కడైనా పదిహేను రూపాయలకు పనిచేసే పరిస్థితి ఉంటుందా, ఆ పదిహేను రూపాయలకు అసలు బ్రతికే వాడు ఉంటడా అని మా పాదయాత్రలో జరిగినటువంటి సంఘటనను తమరి దృష్టికి తీసుకొచ్చాను అధ్యక్షా.

ఇవ్వాళ సాగునీటి ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ మొత్తాన్ని సస్యశ్యామలం చేయాలని, ఆలోచన చేస్తున్నటువంటి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని రోజా వారు విమర్శిస్తున్నారు. ఇష్టమొచ్చినట్లుగా కేసులు వేసి, గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లి తద్వారా ప్రాజెక్టులను ఆపే ప్రయత్నం చేస్తున్నటువంటి మిత్రులకు మేము ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాము. అది కాంగ్రెస్ పార్టీ కావొచ్చు, తెలుగుదేశం పార్టీ కావచ్చు, ఇంకేదైనా కావచ్చు. వ్యతిరేకిస్తున్నటువంటి వారికి మేము ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం. వారు ఎట్లాగో చేయలేక పోయారు. కృతనిశ్చయంతో పనిచేస్తున్నటువంటి ముఖ్యమంత్రి గారికి కాళ్లలో కర్రలు పెట్టే ప్రయత్నం చేయవద్దని, అనేక సందర్భాలలో విజ్ఞప్తి చేశాం.

మేధావులు ఉన్నటువంటి ఈ హౌస్‌లో కూడా విజ్ఞప్తి చేయదలుచుకున్నాం. అధ్యక్షా, కెసిఆర్ గారి జలయజ్ఞం ఏదైతే కొనసాగుతుందో, ఆ యజ్ఞంలో ఇప్పటికే రెండున్నర సంవత్సరాల కాలంలో కృష్ణానది ద్వారా తీసుకున్నటువంటి నీటితో ఇవ్వాళ 4 లక్షల ఎకరాలకు పైన సస్యశ్యామలమై అభివృద్ధి జరిగింది. తమరి అనుమతితో ఒక పేపర్‌ని చూపించే ప్రయత్నం చేస్తాను. ఇవ్వాళ ప్రధాన పత్రికలో ఒక వార్త వచ్చింది. వలసలకు కారణమైన తెలంగాణలో ఉన్నటువంటి పాలమూరులో ఇంతకు ముందు ప్రస్తావించిన నడిగడ్డ ప్రాంతంలో ఒకప్పుడు పల్లేరు కాయలు తప్ప మరొకటి లేనటువంటి పరిస్థితి ఉండేది. అటువంటి పాలమూరులో, వనపర్తిలో, నాగర్ కర్నూల్‌లో.......

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, సోదరుడు శ్రీ కర్నె ప్రభాకర్ గారు చెప్పినట్లు 2002 సంవత్సరంలో రోజు కూలి రూ.15/-లు అని చెప్పారు. ఆ సంవత్సరం తర్వాత శ్రీమతి సోనియాగాంధీ గారు ఉపాధి హామీ చట్టం తీసుకొచ్చి, పెంచడం జరిగింది. వారు వచ్చే అన్ని కార్యక్రమాలు చేస్తున్నారనే impression కంటే, ఏ సోనియాగాంధీగారు అయితే తెలంగాణ ఇచ్చారో, వారు మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ వంటి అనేక స్కీములను తీసుకొచ్చారు. అవి కూడా చెబితే బాగుంటుంది.

శ్రీ కర్నె ప్రభాకర్: అధ్యక్షా, సంతోషం. 2002వ సంవత్సరమని స్పెసిఫిక్‌గా చెబుతున్నాం. ఎందుకంటే, ఉద్యమ కాలంలో మాకున్నటువంటి అనుభవాన్ని చెబుతున్నాను. వారు ఒకవేళ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసిన పరిస్థితి ఉంటే, కోటి ఎకరాలకు నీరు ఇవ్వాలనే లక్ష్యమే మా ముందు ఉండేది కాదు. మేము రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే వైపు పయనిస్తుంటిమి. ఎవరికి విజయం చేరుతుందంటే, లక్ష్యానికి చేరుకున్న వాడే. లక్ష్యం వైపు పరుగులు తీస్తూ, లక్ష్యాన్ని ముద్దాడిన వాడికి మాత్రమే విజయం సాధించినట్లుగా ప్రకటిస్తారు. కానీ, సగంలోనే వదిలిపెట్టి, మోచేతికి బెల్ల పెట్టి నాకిచ్చే ప్రయత్నం చేశారు. ప్రతి ఎన్నికల్లో కూడా ఫలాన ప్రాజెక్టుకు శంకుస్థాపన అని చెప్పి, అది ఐదు, పది సంవత్సరాల వరకు అలాగే కొనసాగించారు. ఓట్ల కోసం మాత్రమే శంకుస్థాపనలు చేసి, కల్వకుర్తి ఎత్తిపోతల, దుమ్ముగూడెం, దేవాదుల వంటి అనేక ప్రాజెక్టులన్నీ కూడా చివరికి శిలా ఫలకాలకే పరిమితమైనటువంటి విషయం ఈ ప్రపంచానికి, ప్రజలకు తెలుసు. వ్యతిరేకిస్తున్నటువంటి కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు ఎంత మాట్లాడిన గానీ ప్రజలలో ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్: బడ్జెట్ గురించి మాట్లాడండి.

శ్రీ కర్నె ప్రభాకర్: నేను మాట్లాడుతున్నది బడ్జెట్‌లో భాగమే అధ్యక్షా. ఇవ్వాళ వ్యవసాయం మెరుగు పడక పోతే తెలంగాణకు ఆర్థిక సుస్థిరత ఉండదు. ఆర్థికంగా తెలంగాణలో ఉన్నటువంటి సామాన్యుడు అభివృద్ధిలోకి రాడు అనే ఆలోచనతో, ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి 75 శాతం గ్రామీణ ప్రాంతం వ్యవసాయం మీదే ఆధార పడి ఉంది కాబట్టి, వ్యవసాయం సస్యశ్యామలమైతే గ్రామాల ఆర్థిక పరిస్థితి బలపడుతుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది.

మిషన్ కాకతీయ ద్వారా దాదాపు 46,000 చెరువులను టార్గెట్‌గా పెట్టుకొని, ఇప్పటికే 17,000 చెరువులను పునరుద్ధరించడం జరిగింది. ఇవ్వాళ ఏ గ్రామానికి వెళ్లినా చెరువుల క్రింద ఉన్నటువంటి ఆయకట్టు పెరిగింది. నాకు మా గ్రామంలో 30 ఎకరాల భూమి ఉంది. దాదాపు 40 సంవత్సరాలు మేము వ్యవసాయం

చేసుకుంటున్నాం. మా నాన్న టీచర్, మా అమ్మ పేరు శివలీల మహిళా రైతు అధ్యక్షా. రెండు సంవత్సరాల క్రితం మా భూమి దగ్గరకు వెళితే పల్లేరు కాయలు తప్ప మరొకటి కనిపించని పరిస్థితి ఉన్నది. ఇవ్వాళ డిండి ప్రాజెక్టు రిజర్వాయర్లలో భాగంగా ఉన్నటువంటి చెర్లగూడం రిజర్వాయర్ ద్వారా లక్ష ఇరవై వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని, ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దాంట్లో భాగంగానే పూర్తిగా వెనుకబడినటువంటి నారాయణపురం, మర్రిగూడెం మునుగోడు, చౌటుప్పల్ ప్రాంతాలన్నీ కూడా సస్యశ్యామలం అయ్యేటటువంటి అవకాశమున్నది.

ఎందుకు నా ఉదాహరణ చెబుతున్నానంటే, ప్రత్యక్ష సాక్షిని కాబట్టి. మేము గతంలో వ్యవసాయం చేస్తున్నటువంటి సందర్భంలో సుభిక్షంగా ఉంటిమి. ఇంటి ముందు పది గేదెలు ఉండి, పాలు అమ్ముకునే సందర్భం ఉండేది అధ్యక్షా. ఇవ్వాళ గ్రామంలో వ్యవసాయం చేయలేక పొట్టచేత పట్టుకొని హైదరాబాద్‌కు వచ్చే పరిస్థితి ఉందే తప్ప, మరో పరిస్థితి లేదు. వ్యవసాయం అభివృద్ధి చెందినట్లయితే, గ్రామంలో ఉన్నటువంటి వడ్ల, కమ్మరి, కుమ్మరి, రజక వృత్తులు బాగు పడతాయి.

**12.00 మ.** తద్వారా ఈ రంగాలన్నీ పరిపుష్టి చెందినట్లైతే తప్పకుండా ఆ గ్రామాల పరిస్థితి మెరుగుపడుతుంది. గ్రామంలో ఉన్న ఆర్థిక పరిస్థితి మెరుగుపడితే గ్రామస్థుల కొనుగోలు శక్తి పెరుగుతుంది. కొనుగోలు శక్తి పెరగడం ద్వారా ఆ గ్రామ వాసులు వలసలకు పోకుండా ఉన్న ఊరిలోనే ఉంటూ పిల్లలని చక్కగా చదివించుకొనే అవకాశం ఉంటుంది. ఈ విషయాలన్నీ ఆలోచించకుండా అభివృద్ధి అంటే హైదరాబాదులోనే ఉంటుందని, కేవలం కంప్యూటర్స్ చిప్స్ తయారుచేస్తే చాలని ఒకరు, గతంలో పాలించిన వారు టి.వీలలో బ్యాక్‌గ్రౌండ్ పచ్చగా ఉండేటట్లు చేసి చూపిస్తే అదే అభివృద్ధి అని మరికొందరు అనుకుంటున్నారు. మనం ఆలోచించవలసినది జరగవలసిన అభివృద్ధి గురించి, సకాలంలో రైతులకు నీరందించడానికి కావలసిన ప్రాజెక్టుల రీ—డిజైనింగ్ ఏమిటనేది ఆలోచించాలి. రెండున్నర సంవత్సరాల క్రితం ఇంజనీర్ల సమావేశం జరుగుతుంటే మన ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావుగారు నల్లవాగు, చలిమలవాగు, మెత్తడివాగు, దేవాదుల, అలీసాగర్, వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి ప్రాజెక్టులు, ఖమ్మం జిల్లాకు సంబంధించినటువంటి ప్రాజెక్టులు, ఇతర ప్రాజెక్టుల గురించి చెబుతుంటే అక్కడ ఉన్న ఇంజనీర్లు ఆశ్చర్యపోయి, సార్ మేము ఏ ప్రాజెక్టు చేస్తే ఆ ప్రాజెక్టుకు సంబంధించిన విషయాల గురించి మాత్రమే తెలుస్తాయి. మీకు ఇన్ని ప్రాజెక్టుల గురించి ఏవిధంగా తెలిసాయి అని అడిగారు. దానికి శ్రీ కె. చంద్రశేఖర్ రావుగారు నేను గత 14 సంవత్సరాల నుండి చేసిన ఒకే ఒకపని నీటిని తీసుకురావడానికి ఎక్కడెక్కడ అవకాశాలున్నాయి, ఏ ఏ ప్రాంతాలకు సరఫరా చేయాలి మొదలగు విషయాల గురించి ఆలోచించానని చెప్పారు. ముఖ్యమంత్రి కాకముందే రెండున్నర సంవత్సరాల ముందు ఇంజనీర్లని పిలిపించి ఈ విషయం గురించి ప్రస్తావించడం జరిగింది. ఆ సందర్భంలో అక్కడే ఉండి విన్న ప్రత్యక్ష సాక్షిని నేను. మనకు తెలంగాణ వస్తదని, రీ-డిజైన్ చేయవలసిన పరిస్థితి వస్తదని, తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని ఆనాడే ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ విధంగా అభివృద్ధి గురించి మా ప్రభుత్వం ఆలోచిస్తుంటే ప్రతిపక్షాల వారు విమర్శించడం మంచిది కాదని తెలియజేస్తున్నాను.

రుణమాఫీని ముందుకు తీసుకుపోయే క్రమంలో గతంలో మేము ఆర్.బి.ఐ. సహకారం కోరినా, కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినా మాకు ఆనాడు చాలా నీతులు చెప్పారు. రుణమాఫీ చేయడం వల్ల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుంది, indiscipline ప్రోత్సహించినట్లు అవుతుంది, ఇది కరెక్ట్ కాదని నీతులు, మంచి-మంచి సామెతలు చెప్పారు. కానీ, వారి అవసరార్థం. వారికి అవసరం అయితే ఎలా ఉంటుంది అంటే, తమదాకా వస్తే గానీ తెలియదన్నట్లు చెబుతారు. ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలు వస్తే మాత్రం అక్కడ వారి పార్టీయే ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాలి కాబట్టి, ప్రధానమంత్రి ప్రిస్టేజి అంశం కాబట్టి, సీదా పోయి అక్కడ మొత్తం మాఫీ చేస్తామని చెప్పారు. ఈరోజు నేను మీద్వారా వారిని అడుగుతున్నాను. నిజంగా వ్యవసాయానికి కేటాయింపులు తగ్గాయనే బాధ వారికి ఉంటే, ఆ భావన వారికుంటే ఈరోజు ఉత్తరప్రదేశ్‌కి ఒక నీతి, తెలంగాణకి ఒక నీతా అధ్యక్షా?

ఈరోజు నరేంద్ర మోదీ గారు భారతీయ జనతా పార్టీని నడుపుతున్న ఎన్.డి.ఏ. ప్రభుత్వం తెలంగాణకు వారు ప్రధానమంత్రి కాదా అధ్యక్షా? తెలంగాణలోని రైతులు, రైతులు కాదా. తెలంగాణ రైతాంగం పట్ల, తెలంగాణ వ్యవసాయం పట్ల మిత్రులు వ్యక్తం చేస్తున్న వారి బాధ, ఆవేదనను గమనించే, రైతాంగం సంక్షోభంలో ఉన్నటువంటి పరిస్థితిని గమనించే ప్రతి సంవత్సరం దాదాపు రూ.4వేల కోట్ల చొప్పున రుణమాఫీ చేస్తున్నాము. కొత్త రాష్ట్రం అయినప్పటికీ కూడా ఇంత వేగంగా ఎదుగుతున్నప్పటికీ కూడా వారు నాలుగవ బడ్జెట్ అన్నారు. అవును, ఈ నాలుగు బడ్జెట్‌లలోనే ఒక్కొక్క బడ్జెట్‌కి రూ.4,250కోట్ల చొప్పున రూ.17,000కోట్ల రుణమాఫీ చేయడం జరిగింది. నిజంగా వారి ప్రభుత్వానికి, పార్టీకీ చిత్తశుద్ధి ఉంటే, గౌరవ సభ్యులు రామచంద్ర రావు గారు ఇక్కడ మాట్లాడడం కాకుండా ప్రధానమంత్రి గారి వద్దకు భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ తరపున వెళ్లమనండి. వెళ్లి అక్కడ కూర్చోమనండి కావాలంటే మేము కూడా వారితో కలసి వెళతాం. కేటాయింపులు తగ్గుతున్నాయి, రైతులు సంక్షోభంలో ఉన్నారని గౌరవ సభ్యులు అంటున్నారు. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి రూ.17,000కోట్లలో కనీసం సగమైనా కేంద్ర ప్రభుత్వం భరాయిస్తే బాగుంటుంది. వారి ఆవేదనలో కేవలం ఈరోజు ఈ ప్రభుత్వాన్ని నిందించడమే కాకుండా నిజంగానే రైతులపట్ల చిత్తశుద్ధి ఉందనడానికి ఒక అర్థం ఉంటుంది.

రెండవ మాట కూడా చెప్పాలి, కేంద్ర ప్రభుత్వం ఈ ఒక్క సందర్భంలోనే కాకుండా మిషన్ భగీరథ గురించి మాట్లాడుతూ, మిషన్ భగీరథకి లోన్స్ ఎందుకని మాట్లాడుతుంటారు. నీతి ఆయోగ్ ఛైర్మన్ శ్రీ అరవింద పనగారియా గారు ఇక్కడకు వచ్చి, ఇది మంచి కార్యక్రమం అని చెప్పి రూ.15వేల కోట్లు రుణం తీసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వానికి రెకమెండ్ చేయడం జరిగింది. అదేరకంగా మిషన్ కాకతీయ మంచి కార్యక్రమమని ఒక ఐదు వేల కోట్లు ఇవ్వండని సిఫారసు చేయడం జరిగింది. మొత్తంగా రూ.20వేల కోట్లు ఇవ్వండని వారు నియమించిన నీతి ఆయోగ్ రెకమెండ్ చేస్తే కూడా ఇప్పటిదాకా దానికి అతీగతీ లేదు, చేసింది ఏమీ లేదు. ప్రక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చూస్తే ప్యాకేజీలు ఇచ్చామని సన్మానాలు చేయించుకుంటున్నారు, సంతోషం. ఆంధ్రప్రదేశ్‌కి మీరు ఏమి ఇచ్చినా మేము ఏమి తప్పు పట్టం. కానీ, తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాల్సింది ఇవ్వకుండా, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని అభినందించకుండా ఈరకంగా నిందించే వ్యాఖ్యలు చేయడం మంచిది కాదు. వారు న్యాయవాది అన్నప్పుడు న్యాయం మాట్లాడాలి. మంచి పని చేస్తున్నా అది చెప్పకుండా ఇంత అన్యాయంగా నిందారోపణ చేయవద్దు. దయచేసి, వ్యవసాయం పట్ల వారికి శ్రద్ధ ఉందని నేను అనుకుంటున్నాను. కావాలంటే వారి ఆధ్వర్యంలోనే గౌరవనీయులు డా.లక్ష్మణ్ గారు, రామచంద్ర రావు గారు, కిషన్ రెడ్డి గారు, దత్తాత్రేయ గారు మేము వస్తాము. మా ముఖ్యమంత్రి గారికి మేము విజ్ఞప్తి చేస్తాం. సార్ మనం పోదాం, వారు కేంద్రంలో పలుకుబడి ఉన్నవారు. వారు గనుక సహకరిస్తే మనకు సగం డబ్బులొస్తాయి. రైతులకు న్యాయం జరుగుతుందని అనుకున్నప్పుడు తప్పకుండా చేస్తాం.

కానీ, వారు చేసిన మంచిని చెబుతూ, ఇంకా మంచి పని చేయాలని చెబితే బాగుంటుంది. కానీ, ఏమీ చేస్తలేమన్నట్లు, కేటాయింపులు తగ్గిపోయాయన్నట్లు, నిందాపూర్వకంగా మాట్లాడడం మంచిది కాదు. వారు పెద్దలు, న్యాయవాది. న్యాయం మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్ర రావు : అధ్యక్షా, నేను ఎవరినీ నిందించడానికి రాలేదు. నేను కేవలం కేటాయింపుల్లోనే ఫిగర్స్ తగ్గాయని చెప్పాను. ఎందుకు తగ్గాయి, ఎట్లా తగ్గాయని ప్రభుత్వం చెప్పే అవకాశం ఉంటుంది. కానీ, వారు కూడా గుర్తు పెట్టుకోవాలి, మోదీ గారు మొత్తం దేశానికే ప్రధానమంత్రి. వారు తెలంగాణకి ఎటువంటి సహాయం కావాలంటే అటువంటి సహాయం చేస్తామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారితో కూడా ఇక్కడికి వచ్చినప్పుడు మాట్లాడడం జరిగింది. ఎప్పుడు కూడా Telangana is top most priority for the Central Government. ఆ విషయం గౌరవ మంత్రివర్యులకి కూడా తెలుసు. కొన్ని విషయాల్లో డిలే ఉండవచ్చు, కొంతవరకు ప్రధానమంత్రి గారికి ఉండే ప్రాబ్లమ్స్ వల్ల ఈ రాష్ట్ర సమస్యల పట్ల కొన్ని విషయాల్లో నిర్ణయం తీసుకోకపోవచ్చు. కానీ, నిధుల విషయంలో గానీ, అభివృద్ధి విషయంలో గానీ, ఇప్పుడు గౌరవ మంత్రివర్యులు వారే అన్నారు కేంద్ర ప్రభుత్వం మమ్మల్ని అప్రిషియేట్ చేసిందని, ప్రధానమంత్రి గారు అప్రిషియేట్ చేశారని చెప్పారు. ఇంకా నిందించాల్సిన అవసరం మాకు లేదు. కానీ, రాష్ట్రంలో రైతులు బాధపడుతున్నప్పుడు వారి సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత మామీద ఉంటుంది. ఏదైనా తప్పు కనబడితే, ఎక్కడైనా ఏదైనా లోపం కనబడితే ఆ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత మామీద ఉంటుంది.

మేము చెప్పకపోతే విపక్ష పార్టీగా ప్రజాస్వామ్యంలో వైఫల్యం చెందిన వారం అవుతాము. రైతుల రుణమాఫీ గురించి గతంలో మేము డిమాండ్ చేశాం, కాంగ్రెస్ పార్టీ వారు కూడా డిమాండ్ చేయడం జరిగింది, సి.పి.యం. పార్టీ చేసింది, అందరూ చేశారు. ఒకే ఒక స్ట్రోక్‌లో లక్ష రూపాయలు మాఫీ చేయమని చెప్పారు. సరే అప్పుడు మ్యానిఫెస్టోలోనే టి.ఆర్.ఎస్. పార్టీ పెట్టింది, మేము పెట్టలేదు. మా మ్యానిఫెస్టోలో లేదు. ఉత్తరప్రదేశ్‌లో పెట్టారంటే, అక్కడ ఉన్నటువంటి పరిస్థితులు, అక్కడ ఉన్నటువంటి అఖిలేష్ యాదవ్ ఆ రాష్ట్రాన్ని వెనుకకు తీసుకుపోయారు, వ్యవసాయ రంగాన్ని వెనుకకు తీసుకుపోయారు కాబట్టే, ఈ అవసరం వచ్చిందని వారు భావించి ఉండవచ్చు. అందుకే అక్కడ కమిట్ అయి ఉండవచ్చు.

శ్రీ కె. తారకరామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు వక్రభాష్యాలు చెప్పవద్దు. మేము కూడా మా మ్యానిఫెస్టోలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పాము తప్ప, ఒకే దఫాలో చేస్తామా, పలు దఫాల్లో చేస్తామా? రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి, ప్రభుత్వ ప్రాధాన్యతలను బట్టి చేయాల్సి వస్తుంది. వారు అభినందించాల్సిన విషయం. ఎందుకంటే ఈ బడ్జెట్‌తో ఈ దేశంలోనే ఇదివరకు ఏ రాష్ట్రం కూడా చేయని విధంగా చేసింది. మనందరం చాలా కన్వీనియెంట్‌గా మరచిపోతున్న అంశం ఏమిటంటే, వారి ఏలుబడిలో ఉన్న చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ అదేరకంగా కొత్తగా వారి ఏలుబడిలోకి వచ్చిన ఉత్తరాఖండ్, పదిహేను సంవత్సరాల తరువాత ఆ రాష్ట్రాలు కుదురుకోడానికి మొన్న మోదీ గారు నెల, రెండు నెలల క్రింద పోయి చత్తీస్‌ఘడ్‌లో కొత్తగా కొన్ని కార్యాలయాలు ఓపెన్ చేయడం జరిగింది. 15 సంవత్సరాల నుండి ఇంకా కుదుటపడుతూనే ఉన్నాయి ఆ రాష్ట్రాలు. మన రాష్ట్రం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల్లో సాధిస్తున్న వృద్ధి రేటు గురించి, నెంబర్స్ గురించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొద్దిగా ఎక్కువ చేసి చూపెడుతున్నారేమో అనే ఆలోచనలో మాట్లాడారు. అయ్యా అవి మా నెంబర్లు కాదు. ఆటోమేటిక్‌గా అవి కేంద్ర ప్రభుత్వం ఇచ్చినవే. కేంద్ర ప్రభుత్వం యొక్క Ministry of Statistics నుండి వచ్చిన నెంబర్లే అవి, మేము ఇచ్చేటివి కాదు. కొంతమంది మిత్రులు బయట మాట్లాడుతున్నారు ఇదేదో మేము పెంచుతున్నామని. నెంబర్లు పెంచడం అంటే గడ్డాలు మీసాలు పెంచినంత ఈజీ కాదు. ఖచ్చితంగా నెంబర్లను సాధికారికంగా ఒక ప్రభుత్వం, ఇంకో ప్రభుత్వానికి నివేదించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఒకటికి రెండుసార్లు ఆలోచించుకొని ఇవ్వవలసిన అవసరం ఉంది. మనకు ఇక్కడ, కేంద్రంలో అక్కడా ప్రభుత్వాధికారులు ఉంటారు.

గౌరవసభ్యులందరికీ, ఒక విజ్ఞప్తి ఏమిటంటే, వారిద్వారా కేంద్ర ప్రభుత్వానికి కూడా ఏమిటంటే - ఈరోజు ఉత్తరప్రదేశ్‌కి వచ్చేసరికి ఒక నీతి, తెలంగాణకు వచ్చేసరికి ఒక నీతి కాదు. మన ముఖ్యమంత్రి గారిది ఒకటే సిద్ధాంతం జిస్‌కా కాయా-ఉస్‌కా గాయా. వారు మంచి పని చేస్తే మేము పొగిడాము, ఇదే శాసన పరిషత్తులో అభినందించాం. జాతీయ రహదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం మనకు సహకరించింది. 60 ఏళ్లల్లో వచ్చిన జాతీయ రహదారులు కేవలం ఈ రెండున్నర ఏళ్లల్లో సాధించుకున్నామని ఒకసారి కాదు. ఇక్కడ తీర్మానం చేసి నరేంద్ర మోదీ గారికి, నితిన్ గడ్కరీ గారికి ధన్యవాదాలు చెప్పిన సంస్కారమున్న ప్రభుత్వం మన ప్రభుత్వం. కాబట్టి ఎక్కడ మంచి జరిగిందో అక్కడ మంచి జరిగిందని చెబుతున్నాము. ఎక్కడైతే మంచి జరగడం లేదో, ఎక్కడైతే జరగాల్సి ఉందో అక్కడ

జరగనప్పుడు ఎత్తి చూపాల్సిన బాధ్యత మాపై ఉన్నది. ఇందాకవారు ఒకమాటన్నారు, ఉత్తరప్రదేశ్‌లో అక్కడున్నటువంటి పరిస్థితులనుబట్టి అక్కడ వారు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఓ.కె. ఉత్తరప్రదేశ్ రైతులు మాత్రమే రైతులా, తెలంగాణ రాష్ట్రరైతులు రైతులు కాదా? ఆ మాట అడిగే సందర్భం, ఔచిత్యం ఈ తెలంగాణ ప్రభుత్వానికి గానీ, తెలంగాణ ప్రజాప్రతినిధులకి గానీ ఉండడానికి లేదా? కేవలం ఉత్తరప్రదేశ్‌కి మాత్రమేనా అక్కడినుండి ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రధానమంత్రి గారు అక్కడికే పని చేయాలా? ఆయన దేశానికి ప్రధానమంత్రి. దేశానికి ప్రధానమంత్రి అయినప్పుడు తెలంగాణ ప్రభుత్వం తనంత తానుగా రూ.17,000కోట్ల రుణమాఫీ చేసినప్పుడు అందులో సగం బరాయిస్తే తప్పేముంది. ఒకవేళ వారి పార్టీకి, వారికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే ముందుకు రమ్మనమనండి. వారినే డెలిగేషన్ తీసుకుపొమ్మనండి, మేము వెళ్తాం వారితోపాటుగా. ఆ విషయంలో మాట్లాడుతున్నప్పుడు దానినేదో రాజకీయం చేస్తున్నామని అనుకోవద్దు. వారు ఉత్తరప్రదేశ్‌లో రుణమాఫీ చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీకి నడుం బిగించిన నాడేమో అభ్యంతరం చెప్పిన వారు ఉత్తరప్రదేశ్‌లో ఎట్లా చేస్తున్నారని నేను అడిగాను. దానికి వారు సమాధానం చెప్పకుండా కేంద్ర ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలు చేస్తుంది, కొంత ఆలస్యం జరుగుతుందని చెబుతున్నారు.

వారు ఆంధ్రప్రదేశ్‌కి న్యాయం చేసినా మేము వెల్‌కమ్ చెబుతున్నాము. ఉత్తరప్రదేశ్‌లో రుణమాఫీ చేసినా వెల్‌కమ్ చేస్తున్నాము. తెలంగాణకు కూడా న్యాయం చేయండి, తెలంగాణకు కూడా ఆయనే ప్రధానమంత్రి, ఇంకొకరు లేరని తమ ద్వారా వారికి గుర్తు చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రుణమాఫీ ఈ రాష్ట్రానికి కూడా చేయాలి. ప్రక్క రాష్ట్రానికి స్పెషల్‌ప్యాకేజీ ఇచ్చినట్లుగా ఇవ్వాలని ఇప్పుడు అన్నదాతల కష్టాలను దృష్టిలో పెట్టుకొని అందరం యునానిమస్‌గా ఒక తీర్మానం చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ప్రధానమంత్రి అంటే దేశానికే ప్రధానమంత్రి, రూ.49వేల కోట్లు అక్కడ ఇచ్చినప్పుడు, రైతు ఆత్మహత్యల్లో మన రాష్ట్రం దేశంలోనే రెండవది, మహారాష్ట్ర తరువాత. మనకు కూడా సహృదయంతో సహాయం చేయాల్సిన అవసరం ఉంది. ఇది మంచి సూచన. ఇందులో భేషజాలకు పోకుండా అందరం యునానిమస్‌గా ఒక రెజల్యూషన్ చేసి కేంద్రానికి పంపించాలి. రెజల్యూషన్ నెం.1 – మొదటి పేరాలో ఉత్తరప్రదేశ్ మాదిరిగానే మాకు కూడా పెద్ద ఎత్తున రుణమాఫీ చేయాలి. విభజన చట్టంలో పొందుపరచిన విధంగా మనకు కూడా ప్రత్యేక ప్యాకేజీలను ఇవ్వాలని అందులో విభజన అంశాలను కూడా పొందుపరచి యునానిమస్‌గా రెండు సభల్లో తీర్మానం పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్ర రావు : అధ్యక్షా, నేను ఇక్కడ ఒక బి.జె.పి. ప్రతినిధిగానే ఉన్నాను. కానీ, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిని కాదు. కానీ, ఈరోజు ఉత్తరప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందంటే, అదే పద్ధతిలో తెలంగాణలో కూడా తప్పకుండా రుణమాఫీ చేయాలని మన తరఫున అడుగుతానని మనవి చేస్తున్నాను.

సబ్‌కా సాత్–సబ్‌కా వికాస్ అనే మాట ప్రధాన మంత్రి గారు అన్నారు. ఇక్కడ మనకు రాజకీయ విభేదాలు ఉండవచ్చు. కానీ, ప్రధాన మంత్రి గారికి ఏ ఒక్క రాష్ట్రంతో కూడా విభేదాలు లేవు. ఖచ్చితంగా మన రాష్ట్రానికి కూడా సహాయం చేయాలని మేము కూడా అడుగుతాము. అనేకసార్లు తెలంగాణకు న్యాయం చేయాలని అడుగుతున్నాము. రుణమాఫీ చేస్తున్న విషయంలో బ్యాంకుల వద్దకు వచ్చేసరికి చాలా కన్ఫ్యూజన్ ఉంది. పాస్‌బుక్స్ ఇవ్వడం లేదని, రుణాలు కట్టినా కూడా వాటిని కేవలం ఇంట్రెస్ట్ రూపంలోనే తీసుకుంటున్నారని ఉంది. కొంతమంది రైతులు ఇప్పుడు కూడా ఫిర్యాదు చేస్తున్నారు. దాని విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుందని కోరుతున్నాను.

నేను కేవలం గత సంవత్సరం ఫిగర్స్‌కి, ఈ సంవత్సరం ఫిగర్స్‌కి ఎంత తగ్గినాయి, ఎంత పెరిగాయి. ఎంత రెవెన్యూ expect చేశాం, ఎంత వచ్చాయి. ఇప్పుడు ఎంత ఖర్చు చేస్తున్నారనే విషయంలో మాట్లాడుతున్నాను. బడ్జెట్ విషయంలో మోస్ట్ బ్యాక్‌వర్డ్ కమ్యూనిటీని అభివృద్ధిలోకి తీసుకువచ్చేటటువంటి బడ్జెట్ అని చెప్పడం జరిగింది. ఎంప్లాయీస్ విషయంలో వారి వెల్ఫేర్ గురించి మాట్లాడడం జరిగింది. కానీ, ఇంతవరకు కూడా వారి పి.ఆర్.సి. బకాయిలు చెల్లించలేదని యూనియన్స్ మాట్లాడడం జరిగింది. 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం పి.ఆర్.సి. బకాయిలు కూడా తీర్చాల్సిన అవసరం ఉంది.

విద్య విషయానికి వస్తే కూడా Telangana stands last. అదేవిధంగా ఈ బడ్జెట్‌లో నిధులు అతి తక్కువగా కేటాయించారు. కాబట్టి విద్యమీద ఎక్కువ నిధులు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది.

హైదరాబాద్‌లో నల్సార్ విశ్వ విద్యాలయం ఉంది. దానికి ప్రతిసారీ రాష్ట్రప్రభుత్వం నుండి కొంత బడ్జెట్ కేటాయిస్తాము. గత సంవత్సరం దానికి రూ10 కోట్లు కేటాయించినప్పటికీ, ఈసారి దానిని

కుదించి రూ5కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. NALSAR University is No.2 Law University in the Country and it is National Pride. This is the only National University which is giving 20 per cent reservation to the Telangana Students. ఇతర విశ్వ విద్యాలయాల్లో ఎక్కడా కూడా ఈ రిజర్వేషన్స్ లేవు. దీనికి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఉంది. కాబట్టి, సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద ఈ 20 శాతం జర్వేషన్ ఇస్తున్నారని చాలామంది తెలంగాణ పిల్లలు అందులో చదువుతున్నారు. కాబట్టి, దానికి రూ.5 కోట్లు కాకుండా ఇంకా పెంచాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మన దగ్గర ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు ఉద్యమానికి కేంద్రాలుగా నిలబడ్డాయి. అలాంటిది ఉస్మానియా విశ్వవిద్యాలయానికి కేవలం రూ.200 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. అందుకని దానికి కూడా ఇంకా కొన్ని నిధులు పెంచితే బాగుంటుందని కోరుతున్నాను. ఉస్మానియా విశ్వవిద్యాలయం క్రింద తెలంగాణలో 11 విశ్వవిద్యాలయాలున్నాయి. ఈ 11 విశ్వ విద్యాలయాల్లో 75శాతం పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి. ప్రస్తుతం కాంట్రాక్ట్ లెక్చరర్స్‌తోనే యూనివర్సిటీలు నడుస్తున్నాయి. మామూలుగా కళాశాలల్లో కాంట్రాక్ట్ లెక్చరర్స్ పని చేస్తే తప్పేమి లేదు. కానీ, యూనివర్సిటీలు రిసెర్చ్ సెంటర్స్. రాబోయే రోజుల్లో తెలంగాణకి మేధస్సుతో కూడిన అధికారులు వచ్చే కేంద్రాలు అవి. ఒకవేళ సరైన స్టాఫ్ లేకపోతే న్యాక్ గుర్తింపు కోల్పోయే పరిస్థితి ఉంటుంది. ఈ రోజు డిఎస్‌సి చూస్తే మూడు సంవత్సరాల నుండి కూడా డిఎస్‌సి సెలెక్షన్స్ కాలేదు. ప్రభుత్వం ఇస్తుందని చెబుతున్నది కానీ, ఇంతవరకు ఇవ్వలేదు. ఈ అంశం కూడా ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈరోజు ప్రభుత్వం కెజి టు పిజి అని పాఠశాలలు ఓపెన్ చేస్తున్నారు. కెజి టు పిజి మంచి కార్యక్రమం, అందులో అనుమానం ఏమీ లేదు.

డా. అంబేద్కర్ గారు చెప్పిన విషయాలు మాట్లాడుకోవాలి. అంబేద్కర్ గారు ఒక బుక్ వ్రాశారు. Annihilation of Caste అని. అందులో వారు చెప్పినటువంటి మాట ఏమిటంటే, he thinks that "varna system per se is not bad, for, it was initially meant for sharing of responsibilities for smooth conduct of society and Plato concept of republic division of labour in republic..." కానీ ఈరోజు మనం కుల వ్యవస్థను ఎంతవరకు బలపరుస్తున్నామనేది చూడాలి. బి.సి.ల్లో చాలామంది ఐ.ఏ.ఎస్. అధికారులున్నారు, ప్రొఫెసర్స్ ఉన్నారు, చాలామంది ఉన్నతాధికారులు అయ్యారు. ఎస్సీల్లో కూడా చాలా టాప్ క్యాండిడేట్స్ ఉన్నారు. కానీ, మొత్తంగా వారికి అవకాశం రాలేదు. They are not able to exhibit their talent. కానీ, ఇప్పుడు వారు ముందుకు వస్తున్నారు. వారిని రానివ్వాలి. కానీ, తెలంగాణలో ఏవైతే గ్రామాలున్నాయో, వాటిని ఇంకా backwardnessగా ఉంచాల్సిన అవసరం లేదు. వారందరికి కూడా పట్టణ ప్రాంతాల సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది. అటువంటి పరిస్థితుల్లో రూరల్, అర్బన్‌ని బ్యాలెన్స్ చేయాలి. వ్యవసాయ ఆధారంగా మనం ఏదైతే పెట్టుకున్నామో ఆ క్యాస్ట్ సిస్టాన్ని మనం పెంచుకొంటూ పోదామా? లేకుంటే ఆ క్యాస్ట్ సిస్టాన్ని రిమూవ్ చేద్దామా? బిసిలకు గురుకులాలు పెట్టికేవలం బిసి విద్యార్థులే చదివితే, మైనారిటీలకి గురుకులాలు పెట్టి అందులో కేవలం మైనారిటీలే చదువుకోవాలని అనుకుంటే ఈ పద్ధతి, how long the segregation of the society will continue to exist? ఈ విషయాన్ని ఆలోచించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కాబట్టి, మిక్స్‌డ్‌స్కూల్స్ పెడితే, మిక్స్‌డ్ గురుకులాలు పెడితే, అన్ని కులాల వారు అందులో చదువుకుంటే రానున్న రోజుల్లో వారు ముందుకు పోయేటప్పుడు ఈ సమాజం నాది, ఈ రాష్ట్రం నాది, ఈ దేశం నాది అనే భావన వారిలో ఉంటుందని తెలియజేస్తూ, ఈ మిక్స్‌డ్ గురుకులాలు పెట్టే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

ఈరోజు మిషన్ కాకతీయలో గానీ, మిషన్ భగీరథ విషయంలో గానీ, రెండు పడక గదుల విషయంలో గానీ చూసినట్లయితే, non-budget expenditure చూపెడుతున్నాము. అంటే ప్రభుత్వం ఎక్కడినుండైనా రుణం తీసుకురావాలి. We have to take loan from other financial institutions. దానికి ప్రభుత్వమే గ్యారంటీ ఇస్తుంది. ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని అంటే, రేపు అప్పు కట్టాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. అలా తీసుకువచ్చిన అప్పుల మీద ఇంట్రెస్ట్ కూడా ప్రభుత్వమే కట్టాలి.

1.20 ఆ వడ్డీని నాకున్నటువంటి లెక్కల ప్రకారం ఏడాదికి
మ. రూ.8,000 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి వస్తుంది. దీనివల్ల ప్రభుత్వానికి ఎక్కువ భారం పడుతుంది. దీనిని ఏవిధంగా మనం అధిగమిస్తాం. ఎందుకంటే డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు ఉన్నాయి. దానికోసం కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా సహాయం అందుతుంది. ఆ విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని విషయాలలో నిధులు అందుతున్నాయి.

శ్రీ కె. తారక రామారావు **:** అధ్యక్షా, రేపు ఆర్థిక మంత్రిగారు సవివరంగా సమాధానమిస్తారు. నా వద్ద ఉన్న కొంత సమాచారం,

కొంత మంది నాయకులు, కొన్ని పార్టీలు ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వం ఏదో అప్పుల ఊబిలోకి నెడుతోందని, అప్పులు బాగా చేస్తున్నారని పదే పదే మాట్లాడుతున్నారు. అదే ధోరణిలో హౌసింగ్ విషయంలో కూడా మాట్లాడుతున్నారు. మొన్న ఇదే హౌస్‌లో గవర్నర్ గారికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ బడ్జెట్‌లోనే రూ.1,49,646 కోట్లు ప్రవేశపెట్టుకున్నామనీ, అందులో రూ.20,000 కోట్లు గతంలో తీసుకున్నటువంటి రుణాలకు సంబంధించి వడ్డీలు గానీ, అసలు గానీ పేమెంట్స్ అన్నీ దాదాపు ఈ సంవత్సరంలోనే కట్టబోతున్నామనే విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పారు. ఆ రూ.20,000 కోట్లు మేము తెచ్చిన లోన్లు కాదు అధ్యక్షా, గతంలో ఉన్న ప్రభుత్వాలే తీసుకువచ్చాయి. ఈరోజు ఒకరు ఉండవచ్చు, రేపు ఇంకొకరు రావచ్చు. The Government is an institution and it will go on. ఆ క్రమంలో గతంలో తెచ్చిన అప్పులను ఇప్పుడు మనం కడుతున్నాం.

ఈ సంవత్సరంలో రూ.1,49,646 కోట్లలో దాదాపు 10, 12 శాతం వరకు లోన్లే కడుతున్నాం. ఇంకొక మాట వారికి ఈ సందర్భంగా చెబుతున్నాను. సాధారణంగా అప్పులు ఎట్లా ఇస్తారంటే, ఈరోజు మనకు ఉన్న గ్రోత్ రేటు, జిఎస్‌డిపి ప్రకారం ఒక దామాషా పద్ధతిలో ఎంత వరకు అప్పులు చేయొచ్చో, అంత వరకే అప్పులు చేయడానికి అవకాశముంది. అలాగే outside FRBM కూడా మనం తీసుకునే అవకాశముంది. Outside FRBM i.e. GSDP v/s Debt ratio of Government of India is 69%. తమరు ఒకసారి ఈ దేశంలో ఉన్న 29 రాష్ట్రాలు తీసుకున్నట్లయితే ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తన తన పరపతిని బట్టి, వృద్ధి రేటుని బట్టి, గ్రోత్ రేటుని బట్టి అప్పులు తీసుకుంటుంది. అందులో కొంతమంది ఎక్కువ తీసుకుంటారు. ఉదాహరణకు The ratio of GSDP v/s Debt in West Bengal is 39%, 25% in Gujarat State, 21.2% in Maharashtra while in Telangana State, it is hardly 18%.

ఉదాహరణకు మహారాష్ట్రలో వారికి సంబంధించిన ప్రభుత్వం ఉన్నది. వారి బడ్జెట్ అక్కడ 2016-2017 సంవత్సరం రూ.2,56,000 కోట్లు, కానీ అక్కడ public debt 3,56,000 కోట్లు. తెలంగాణలో ఈరోజు మన బడ్జెట్ రూ.1,49,646 కోట్లు, మన public debt రూ.1,40,000 కోట్లు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బిఎం లిమిట్స్ ఏదైతే పెట్టిందో, రాష్ట్రాలకు ఉండే వృద్ధిరేటుని బట్టి, వాటి పరపతిని బట్టి We are very much in the limits. నిజానికి తెలంగాణకు ఇంకా అప్పులు తెచ్చుకునే వెసులుబాటు ఉంది.

తెలంగాణ ప్రభుత్వం సాధిస్తున్న వృద్ధిరేటు, ఆర్థిక రేటు దృష్ట్యానే, వారి కేంద్ర ప్రభుత్వమే 3 శాతం వరకు ఉన్న మన ఎఫ్ఆర్‌బిఎం లిమిట్స్‌ని, 3.5 శాతానికి పెంచిన విషయాన్ని వారు గుర్తు పెట్టుకోవాలని నేను కోరుతున్నాను. ఇంకొక మాట వారికి మళ్ళీ గుర్తు చేస్తున్నాను. ప్రపంచ వ్యాప్తంగా చూసుకుంటే కూడా మన భారతదేశం 69 శాతం మాత్రమే జిఎస్‌డిపిలో డెట్ రేషియో ఉన్నది. Japan, which is the third largest economy in the world recorded 192%, Italy has 135%, the United Kingdom (British) has 110% while the United State has 98% of ratio of GSDP v/s Debt.

ఎదిగిన టాప్ టెన్ నేషన్స్ ఏవైతే ఉన్నాయో, వాటిలో ఒక ఎనిమిది సార్లు రూపాయి మారకం ఇన్‌టు మన బడ్జెట్ చూసుకుంటే, ఆ లెక్కన మన తెలంగాణ ఇప్పటి వరకు చేసిన అప్పుకి ఇంకా వెసులుబాటు ఉన్నది. ఎందుకంటే వారు పదే పదే ప్రజల్లో వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి ఈ మాట చెబుతున్నాను అధ్యక్షా.

60 ఏండ్లలో గత ప్రభుత్వాలు చేసిన అప్పు, ఈ ప్రభుత్వం రెండేండ్లలో చేసిందని నిన్న, మొన్న కొంతమంది మిత్రులు మాట్లాడారు. దాని గురించి నిన్న ముఖ్యమంత్రిగారు సోదాహరణంగా వివరించారు. ఆనాడు నాగార్జున సాగర్ రూ.92.00 కోట్లతో కట్టారు. ఈరోజు అదే నాగార్జున సాగర్ ప్రాజెక్టును 265 టిఎంసిల సామర్థ్యంతో కట్టాలంటే రూ.92.00 కోట్లతో సాధ్యమవుతుందా అధ్యక్షా? దానికి మరొక వెయ్యిరెట్లు ఖర్చు కాదా! ఆనాడు చేసిన అప్పును, ఈనాడు చేసిన అప్పును ఒకే బాటన కట్టి చూడడమంటే, ఇది ఏ రకంగా సబబో తమరే ఆలోచించాలి.

Net Present Value (NPV) అనేది ఒకటి ఉంటుంది. దీనితో ఈరోజు ఈ ప్రభుత్వం చేసిన అప్పును పోల్చి చూడవలసిన అవసరముంది. ఇది పెద్దల సభ, అన్ని రకాలుగా అవగాహన ఉన్న మేధావుల సభలో, మనం మాట్లాడేటప్పుడు ప్రజలను mislead చేసే విధంగా, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా, అందులో అన్ని తెలిసిన విజ్ఞులు మాట్లాడడం మంచిది కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రామచంద్ర రావు : అధ్యక్షా, నా యొక్క ఆలోచన ఏమిటంటే, మనం బంగారు తెలంగాణ దిశలో వెళ్లాలని ఆలోచిస్తున్నాం. ఇది బకాయిల తెలంగాణగా మారవద్దని It is only a hint and a word of caution. I am not against taking loan for the development, because without taking loan, we cannot develop. ఎందుకంటే ప్రపంచ బ్యాంకు లోన్లు ఇస్తోంది. ఆనాడు మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్

గారు He had to keep gold to take the loan for running this country. ప్రభుత్వాలకు లోను తీసుకునే వెసులుబాటు ఉన్నది. తీసుకోవలసిన అవసరమున్నది. మనకు వనరులు కూడా ఉండవలసిన అవసరమున్నది.

ఈరోజు Per capita income, growth విషయంలో మన రాష్ట్రంలోని 31 జిల్లాలలో ఉన్నటువంటి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాలలో గ్రోత్ రేట్, జీఎస్‌డిపి ఎక్కువగా ఉన్నది. మిగతా జిల్లాలలో తక్కువగా ఉన్నది. We have to bring growth centers, అక్కడ కూడా గ్రోత్ రేట్ పెంచితేనే అలకేషన్ జరుగుతుంది. అల్టిమేట్‌గా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చేటటువంటి సంక్షేమ పథకాలకు వచ్చిన గ్రాంట్లను కూడా ఈ 31 జిల్లాలకు పంచవలసిన అవసరముంటుంది.

Now, as first installment, NITI Aayog has released Rs.411 Crores and another 11500 Crores has been estimated. We are going to cooperate and we will not mislead the people. వాస్తవంగా మనకు ఉన్నటువంటి ఫిగర్స్‌ని ఈరోజు వారి ముందు చెప్పడం జరిగింది. ఎంతవరకు మనం అప్పు తీసుకున్నాం, ఎంత వరకు తీసుకున్న అప్పుకి వడ్డీ కట్టవలసి వస్తోందని చెప్పడం జరిగింది. అది కొత్త తెలంగాణకు భారం కాకూడదన్నదే మా ప్రయత్నం. We are not against borrowings, since we feel, without borrowings, one cannot run the State.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, మళ్లీ వారు బకాయిల తెలంగాణ అంటున్నారు. నేను కూడా బకాయిల భారతదేశం అంటే కేంద్ర ప్రభుత్వానికి వర్తిసుందా! మన కంటే జీఎస్‌డిపి డెట్ రేషియో వారికి 69 శాతం ఎక్కువ ఉన్నది. మేము కూడా బకాయిల భారతదేశంగా మారుస్తున్నారని నరేంద్రమోదీ గారిని అనొచ్చా? వారు అనేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకొని మాట్లాడాలి. మహారాష్ట్ర, గుజరాత్ లేదా తెలంగాణతో చూసుకున్న we are very much within the limits. సోదాహరణంగా స్టాటిస్టిక్స్‌తో చెప్తాను. మేము కూడా బకాయిల భారతదేశంగా మారుస్తున్నారని నరేంద్ర మోదీ గారని అనాలా? మహారాష్ట్రను అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నారు దేవేంద్ర ఫడ్నవీస్ గారని అనాలా? దయచేసి ఎవరో చెప్పారని వారు పెద్దల సభలో మాట్లాడడం కరెక్టు కాదు. ఇప్పుడు వారికి చదివి వినిపించాల్సిన అవసరముంది. పోయిన సంవత్సరంలో గుజరాత్ రాష్ట్రం యొక్క బడ్జెట్ రూ.1,51,852 కోట్లు. అప్పులు రూ.1,65,742 కోట్లు. పోయిన సంవత్సరంలో మహారాష్ట్ర యొక్క బడ్జెట్ రూ.2,56,992 కోట్లు. అప్పులు రూ.3,56,212 కోట్లు. అంటే ఒక లక్షకోట్లు ఎక్కువుంది. పోయిన సంవత్సరంలో మధ్యప్రదేశ్ యొక్క బడ్జెట్ రూ.1,58,713 కోట్లు. అప్పులు రూ.1,11,000 కోట్లు. పోయిన సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ యొక్క బడ్జెట్ రూ.1,35,689 కోట్లు. అప్పులు రూ.1,90,000 కోట్లు.

అంటే బకాయిల ఆంధ్రప్రదేశ్, బకాయిల మధ్యప్రదేశ్, బకాయిల మహారాష్ట్ర, బకాయిల గుజరాత్, బకాయిల భారతదేశం అందామా? మనకు ఒక నీతి, ఇంకొకరికి ఇంకో నీతి, ఇక్కడ మాట్లాడాలి కాబట్టి మాట్లాడతామంటే కరెక్టు కాదు. ఇంతకుముందు నేను చెప్పినట్లు, ఎఫ్ఆర్‌బిఎం లిమిట్స్ పెంచింది కేంద్ర ప్రభుత్వమే, మనకు అనుమతులు ఇచ్చేది కేంద్రమే. ఏ అప్పులు తీసుకోవాలనుకున్నా కేంద్ర ప్రభుత్వం సహకారం ఉండవలసిందే. దయచేసి మనకు మనమే కించపరచుకునే విధంగా, మన ప్రజలని మనమే తప్పుదోవ పట్టించే విధంగా ఉండకూడదు. మిత్రులు కొన్ని సందర్భాలలో ప్రాసకోసం కూడా మాట్లాడుతున్నారు. అది కరెక్టు కాదు.

తమరి ద్వారా వారికి, ప్రజలకు చేసే విజ్ఞప్తి ఏమిటంటే, మన తెలంగాణ అద్భుతమైన పురోగతి సాధిస్తున్న రాష్ట్రంగా, ఆ పురోగతిని కేంద్రమే గుర్తించిన రాష్ట్రంగా ముందుకు వెళ్లే క్రమంలో ఇన్వెస్ట్‌మెంట్స్ శరవేగంగా జరగాలి. ఎందుకంటే ఈ కొత్త రాష్ట్రం మీద ప్రజలకు కోటి ఆశలున్నాయి. శరవేగంగా మా మంచినీటి కార్యక్రమం పూర్తి కావాలి, శరవేగంగా మా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలి, ఇందాక వారు అన్నట్లు హైదరాబాద్ మహా నగరంలో మౌలిక వసతులు కల్పించాలి, ఆసుపత్రులు ఎక్కువగా కట్టాలి. ఈ కోణంలో పెడుతున్న ప్రతి పైసా అప్పు కాదు అధ్యక్షా. పెట్టుబడి తప్ప, ఇంకొకటి కాదు. Please look at this as an investment for future of Telangana State. మనం ఏదైతే పెట్టుబడి పెడుతూ ఉన్నామో, మూడు రెట్లు మనకు ఆదాయం కూడా వస్తుంది. దయచేసి బకాయిల తెలంగాణ అనే మాటను పెద్దలు, విజ్ఞులు దానిని ఉపసంహరించుకొని ఆర్థిక పురోగతికి, ఆర్థిక చోదక శక్తిగా ఉన్న దేశానికి, ఆర్థిక చోదక శక్తిగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుదలలో వారు కూడా తోడ్పడాలని మరొక్కసారి కోరుతున్నాను.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, శ్రీ ఎన్. రామచంద్ర రావు గారికి ఒక విషయం చెప్పదలచుకున్నాను. బడ్జెట్ గురించి చర్చించేటప్పుడు అప్పులు తీసుకునే దాంట్లో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఎంత ఉందనేది కూడా గమనించాలి. మనం ఇరిగేషన్ మీద ఎన్ని ప్రాజెక్టులను కడుతున్నాము, అదేవిధంగా మిషన్ భగీరథలో ఎన్ని ఊర్లకు పైప్‌లైన్ వేస్తున్నామన్నది గమనించాలి. దీంట్లో

క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చాలా ఉంది. అది గమనించి ఈ అప్పు గురించి ఎక్కువ ఆవేదన పడొద్దని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, శ్రీ ఎన్. రామచంద్ర రావు గారు ఇంతకు ముందు కుల వృత్తుల ప్రస్తావన తీసుకు వచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావుగారు పెద్ద ఎత్తున బిసిలకు ఈసారి బడ్జెట్‌లో కేటాయించారు, అత్యంత బీదరికంలో ఉన్నటువంటి కులాల కోసం ఇవ్వాళ ఎంబిసి కార్పోరేషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. గతంలో 12 బిసి గురుకుల పాఠశాలలు ఉండేవి. ఈరోజు వారికి 119 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ఎస్సీలకు, ఎస్టీలకు, మైనారిటీలకు కలిపి మొత్తంగా 500 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి, ఎవరైతే చదువుకునే ఆసక్తి ఉన్న యువకులు ఉన్నారో, వారు పైకి రావాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

గతంలో మత్స్యకారులు ఎవరైతే ఉన్నారో, వారందరు హైదరాబాద్‌కి వచ్చి చేరారు. ఈరోజు చేపలను పెంచే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వెళ్ళి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బాగు చేయడానికి ఆ కార్యక్రమం ఉపయోగుడుతోంది.

శ్రీ ఎన్. రామచంద్రరావు : అధ్యక్షా, ఇంతకు ముందు మంత్రిగారు చెప్పారు. రాబడి వచ్చే దాంట్లో మనం పెట్టుబడి పెట్టాలనేది చెప్పాను. రెవెన్యూ రాని పథకాల మీద పెడితే రాబోయే రోజుల్లో మనకు భారమవుతుందని It is my endeavour to advise the Government to see that the budget is properly spent for public usage and also to earn revenue for the State. నేను కూడా చెబుతున్నాను. ఏ ప్రభుత్వం కూడా అప్పు తీసుకోకుండా, ఫైనాన్షియల్ అసిస్టెన్స్ తీసుకోకుండా That too, Telangana is a new State and we have to help it out. కేంద్ర ప్రభుత్వం దగ్గరికి అందరం కలిసి పోదామని చెబుతున్నాను. Definitely, we are here. మేము పెట్టిన బడ్జెట్టే వంద శాతం ఉందని అంటున్నారు. ప్రతిపక్షాలుగా మా యొక్క సలహాలను పాజిటివ్‌గా తీసుకోండి.

We are with the Government on several issues. You are supporting the Central Government schemes in proper way, more especially the Fasal Bhima Yojana, Pradhan Mantri Krishi Sinchayee Yojana. ఈ రోజు తెలంగాణ రైతులకు ఫసల్ బీమా యోజన, ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన ద్వారా రైతులకు లాభం చేకూర్చండి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనేక పథకాలు ఈరోజు ప్రజల దగ్గరకి పోవడం లేదనే బాధ మాకు ఉన్నది. కేంద్ర ప్రభుత్వం నుండి మన రాష్ట్రానికి వచ్చే నిధులు తక్కువగా వస్తే, అడుగుదాం. Let the beneficiary receive the benefit అనే విషయాన్ని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ సభావత్ రాములు నాయక్ : అధ్యక్షా, ఇవ్వాళ ఈ బడ్జెట్ పైన మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు చాలా మంది మిత్రులు మాట్లాడటం జరిగింది.

یہ بجٹ 33 مہینے کی سرکار اور ساٹھ سال حکومت کرنے والی سرکار کی جانب سے مجھے موقع دیا گیا، میں ان کا شکرادا کر رہا ہوں۔ ہمارے وزیر اعلی کے سی آر جی کی جانب سے ایسا بجٹ ملک میں کہیں نہیں ہے ویسا بجٹ ہے۔ یہ SCs, STs, BCs and Minorities کا بجٹ ہے۔ اس میں تھوڑے لوگوں سے آپ نے قرضہ کیا، آپ نے قرضہ یہ کیا بول کر بول رہے ہیں۔ 33 مہینے کی سرکار میں آج تک ایسا بجٹ نہیں آیا۔ سابقہ حکومتیں SCs, STs, BCs and Minorities کا ووٹ ہی مانگتے گئے لیکن ان کے development کی طرف کوئی دھیان نہیں دیا گیا۔

ఇంతకు ముందు బిజెపి సభ్యులు గుజరాత్ రాష్ట్రం యొక్క బడ్జెట్ రూ.1,51,852 కోట్లు ఉంటే, రూ.1,65,742 కోట్ల అప్పులు ఉన్నాయి. వారి పార్టీ ఉన్న మహారాష్ట్రలో రూ.2,56,992 కోట్ల బడ్జెట్ ఉంటే, రూ.3,56,212 కోట్ల అప్పులు ఉన్నాయి. అదే విధంగా రూ.1,48,000 కోట్ల బడ్జెట్ ఉన్న తమిళనాడులో రూ.2,52,000 కోట్ల అప్పులు ఉన్నాయి. అలాగే కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో రూ.1,65,000 కోట్ల బడ్జెట్ ఉంటే, రూ.1,75,000 కోట్ల అప్పులు ఉన్నాయి. ఏదో మేమే అప్పు చేసినట్లు, ఈ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టినట్లు, అభివృద్ధి దిశకు తీసుకెళ్ళనట్లు మాట్లాడడం సరైనది కాదు.

ఇవ్వాళ పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో కూడా అప్పు ఉంది. గత 60 సంవత్సరాలలో రైతులను పట్టించుకోలేదు. ఇంతకుముందు మా మంత్రివర్యులు చెప్పినట్లు, అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.17,000 కోట్ల రుణాలను మాఫీ చేస్తామని చెప్పలేదు అధ్యక్షా. మేము ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టినప్పుడు.... వీళ్లు అధికారంలోకి వస్తరంటా, తెలంగాణ రాష్ట్రం తెస్తరంటా, రైతులకు లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తరంటా, అని హేళన చేసి మాట్లాడటం జరిగింది.

**1.40 మ.** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 33 నెలలకే రైతులకు రూ.1.00 లక్ష చొప్పున రుణమాఫీ చేసిన ఘనత మన ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర్ రావుగారికే దక్కుతుందని తెలియజేస్తున్నాను. ఎస్టీల

అభివృద్ధి కొరకు రూ. 8,165 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఎస్సీల అభివృద్ధి కొరకు రూ. 14,000 కోట్ల కేటాయించడం జరిగింది. గొర్రెలను పెంచడం మా వంతు అయితే కోసి తినడం 60 సంవత్సరాల చరిత్ర ఉన్న గత పాలకులది అని తెలియజేస్తున్నాను. 60 సంవత్సరాలలో గొర్రెలు, చేపలు, గడ్డి గురించి మాట్లాడారా? చేపల విషయానికి వస్తే 60 సంవత్సరాల నుండి చెరువులలో చేపలు లేకుండా చేసిన ఘనత గత ప్రభుత్వాలదే అని తెలియజేస్తున్నాను. కానీ ఈనాడు చెరువుల దగ్గరకు వెళితే ఒక్కొక్క చేప 2 కేజీల పైగా ఉంది. వాటిని తీసుకొచ్చి ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రిగారికి చూపించడం జరిగింది. 75 శాతం సబ్సిడీతో 4 లక్షల యాదవుల కుటుంబాలకు 84 లక్షల గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది. రెండు సంవత్సరాల తరువాత ఒక్కొక్క గొర్రెను రూ.5,000ల చొప్పున అమ్మడం చేస్తే మొత్తం దాదాపు రూ.20,000కోట్ల దాకా ఆదాయం వస్తోందని ముఖ్యమంత్రిగారు తెలిపారు. అదే విధంగా చేపలు పట్టడం, పెంచడం వంటి పనులు చేసే బెస్త, ముదిరాజ్ కులస్థులకు చేపల విత్తనాలను (fish seed) పంపిణీ చేయడం జరిగింది. గతంలో రజకుల గురించి ఆలోచించిన ప్రభుత్వాలు ఉన్నాయా? కానీ ఈనాడు రజకులు, నాయి బ్రాహ్మణుల గురించి ఆలోచించిన ప్రభుత్వం మా ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. రజకులు బట్టలను తెల్లగా ఉతికి, ఇస్త్రీ చేస్తే వాటిని వేసుకొని కౌన్సిల్‌కి రావడం జరుగుతోంది. అంత మంచిగా బట్టలను ఉతికి, ఇస్త్రీ చేసి వారి గురించి ఆలోచించి వారికి కావలసిన దోభీ ఘాట్లు, డ్రైయర్స్, ఐరన్ బాక్సులు మొదలగు సదుపాయలను, సౌకర్యాలను తెలంగాణ ప్రభుత్వం కలుగజేస్తున్నది. అదే విధంగా నాయి బ్రాహ్మణులు వారు లేకపోతే గ్రామాలలో పెండ్లిళ్లు కూడా కావు. వారు వచ్చి కొన్ని కార్యక్రమాలు చేస్తేనే పెండ్లి తంతు ముగుస్తది. అటువంటి వారి గురించి గత ప్రభుత్వాలు ఆలోచించలేదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత వారికి అధునాతన క్షురశాలలను ఏర్పాటు చేస్తున్నది. గత ప్రభుత్వ పాలనలో చేనేత కార్మికులు ఉరివేసుకునే పరిస్థితులు ఉండేవి. సిరిసిల్లా పోయి ఉరిసిల్లాగా మారింది. కానీ నేడు ఆనాటి పరిస్థితులన్నీంటిని మార్చివేసే విధంగా వివిధ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. గతంలో నెల మొత్తానికి చేనేత వస్త్రాల అమ్మకం దాదాపు రూ.2.00లక్షల లోపు వ్యాపారం మాత్రమే జరిగేది. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత సెక్రటేరియట్‌లో చేనేత అమ్మకాలు జరిపితే ఒక రోజుకు దాదాపు రూ.15.00 లక్షల వరకు వ్యాపారం సాగిందని తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమానికి రూ. 1200 కోట్లను బడ్జెట్‌లో కేటాయించింది. ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర అధికారులు కూడా వారానికి ఒకరోజు చేనేత వస్త్రాలను ధరించాలని ఒక సర్క్యులర్‌ను ఇవ్వడంతో చేనేత అమ్మకాలు బాగా పెరిగాయి.

గతంలో మార్కెటింగ్ శాఖ ఛైర్మన్ ఎవరంటే మా సుధాకర్ రెడ్డి, మా రామచంద్రరావు అనేవారు కానీ, నేడు బదియా నాయక్, రాములు నాయక్ అంటున్నారు అంటే వీరిని ఏ స్థాయిలో పైకి తీసుకొచ్చారో తెలుస్తోంది. పనిచేసేవారికి మా ముఖ్యమంత్రిగారు అన్నట్టు

جس کا کھایا، اس کا گایا۔ یہ سرکار، یہ ٹیم، یہ کیبینیٹ میں ہمارے وزیر اعلی ایماندار آدمی ہیں، آج بھی ہم بولتے ہیں کہ کانگریس پارٹی ہم لڑنے کے بعد ہم نے تلنگانہ حاصل کیا ہے، آج بھی بولتے ہیں ہم لوگ۔ جس کے لئے جس کا کھایا، اس کی بات ہی کرتے ہیں، دوسروں کی بات نہیں کرتے۔

స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు అయినా మేము స్వాతంత్ర్యం వచ్చినట్లు భావించలేదు, కానీ ఈనాడు ఎంబీసీ వర్గాల వారికి రూ.1000కోట్లు కేటాయించినందు వల్ల స్వాతంత్ర్యం వచ్చినట్లు భావించామని వారు తెలియజేసారు. కళ్యాణ లక్ష్మీ గురించి

جمعرات بازار میں دس ہزار کے پچیس ہزار دیتے تھے۔ ایک ہفتہ میں پلنگ ٹوٹ جاتا تھا۔

వారికిచ్చే దానిలో రూ. 10,000 అధికారులకు వెళ్లిపోయేవి. 2004వ సంవత్సరంలో దేవరకొండలోని తండాలకు ప్రచారం కోసం వెళ్లినప్పుడు పిల్లలను చంపుకోవడమా, అమ్ముకోవడమా అనే పరిస్థితులు ఉండేవి. మాకు పెండ్లి భారం ఎక్కువ అవుతుంది, వారిని పోషించే శక్తి లేక చంపుకోవడమా, లేదా అమ్ముకోవడమా అని తండాల వాసులు సమాధానాన్ని చెప్పారు. తండాలో అగ్ని ప్రమాదం కారణంగా రూ. 40,000ల నష్టం జరిగి పెండ్లి ఆగిపోతే వారికి లక్ష రూపాయల నగదు సహాయం ముఖ్యమంత్రిగారు చేశారు. నేను కూడా వారితోపాటు ఉన్నాను. వీరి గురించి ఆలోచించిన ముఖ్యమంత్రిగారు గతంలో కేవలం ఎస్సీ, ఎస్టీలకు వర్తించే పథకాన్ని ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాలలో ఉన్న దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అన్ని కుటుంబాలకు వర్తించే విధంగా రూ.51,000 నుండి రూ. 75,116లకు పెంచడం జరిగింది. అదే విధంగా మహిళా సంక్షేమం కోసం రూ.650 కోట్లు కేటాయించారు. గర్భిణిస్త్రీలకు రూ. 12,000లను మూడు విడతలలో, మరియు ఆడపిల్ల పుడితే మరొక రూ. 1000 అదనంగా, పుట్టిన పిల్లలకు 16 వస్తువులతో కూడిన కెసిఆర్ కిట్‌ను అందించడం జరుగుతోంది. గత ప్రభుత్వాల పాలనలో అంగన్ వాడీ సిబ్బందికి జీతాలు పెంచమంటే ఇందిరా పార్కులో

గుర్రాలతో తొక్కించారు. ఈనాడు వారి జీతాలను రూ. 7500 నుండి రూ. 10,500లకు పెంచిన ఘనత మన ప్రభుత్వానిదేనని తెలియజేస్తున్నాను. అప్పులు చేశారని ప్రతిపక్షాల వారు అంటే మరి ఈ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం ఎలా జరుగుతుంది. అప్పులు చేశామని కాకుండా అభివృద్ధి ఎంత వరకు చేస్తున్నారని ఆలోచించాలని ప్రతిపక్షాలను కోరుతున్నాను.

గతపాలనలో దళితులకు భూమి ఇచ్చారా? ఇస్తే ఎటువంటి భూమి ఇచ్చారు చెట్లల్లో, గుట్టలలో, కొండలలో వ్యవసాయానికి పనికి రాని భూమిని ఇవ్వడం జరిగింది. కానీ నేటి ప్రభుత్వం 9666 ఎకరాల భూమిని ఎస్టీ వర్గాల వారికి ఇవ్వడం జరిగింది. ఇక గురుకుల విషయానికి వస్తే నారాయణ్ ఖేడ్‌కు వెళ్లి చూస్తే, ఈ గురుకుల పాఠశాలలో నా కొడుకుకు ఎందుకు సీటు దొరకలేదని బాధపడతారు. మేము ఎస్సీ హాస్టల్స్‌లో చదువుకునే రోజుల్లో గంజి అన్నం పెట్టేవారు. ఆ అన్నం తింటే మా పెదవులు పగిలిపోయేవి. నేడు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. మంచి వసతులతో, సౌకర్యాలతో గురుకుల పాఠశాలల నిర్మాణాలు చేపట్టడం జరిగింది. ఈనాడు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పిల్లలు హీరోలలాగా కనిపిస్తున్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఎవరైనా అమెరికా అధ్యక్షుడు గానీ, ఇతర దేశాలన నుండి అధికారులు వస్తే గిరిజనుల డ్యాన్సులు చూపించడం తప్ప వారికి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు. నేడు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి మన రాష్ట్ర ఘనతను చాటారు. ఎస్టీ విద్యార్థులకు 51 రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. గతంలో 4 స్టడీ సర్కిల్స్ ఉంటే మరి కొన్నింటిని కూడా ప్రారంభించడం జరిగింది. మైనార్టీల పిల్లలు ఎక్కువగా ఇరానీ సెంటర్స్‌లో, పంక్చర్ దుకాణాలలో పనిచేస్తూ ఉండేవారు. కానీ నేడు ఆ పిల్లలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చక్కగా చదువుకుంటున్నారు. ఎస్సీ, ఎస్టీల వర్గాల వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కూడా నిర్మించి ఇవ్వడం జరిగింది. అదే విధంగా గత ప్రభుత్వాలు పెండ్లిళ్లకు బ్రాహ్మణులను పిలుచుకొని వారి అవసరాలను తీర్చుకునేవారు కానీ వారి యొక్క సంక్షేమాన్ని గురించి పట్టించుకోలేదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత మన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావుగారు బ్రాహ్మణుల సంక్షేమం కోసం రూ. 100 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. కాంట్రాక్ట్ ఉద్యోగాలు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు గత ప్రభుత్వాల పాలనలో తీసుకొచ్చారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని సభా ముఖంగా తెలియజేస్తున్నాను. జర్నలిస్టు సోదరుల సంక్షేమం కోసం రూ. 3.00 లక్షలు, హెల్త్ కార్డులను జారీ చేసింది. గతంలో హైదరాబాదులో గొడవలు జరిగితే మిలట్రీ వారిని కాంగ్రెస్ పార్టీ వారు పిలిపించేవారు తప్ప వారి గురించి, వారి సంక్షేమం గురించి ఆలోచించలేదు. నేడు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సైనిక సంక్షేమం కోసం నిధులను కేటాయించారు. విద్యా, వైద్య, ఆరోగ్య, రహదారుల నిర్మాణం, విద్యుత్, హరితహారం, పరిశ్రమలు, శాంతి భద్రతలు మొదలగు అన్ని రంగాలను అభివృద్ధి పరుస్తూ వస్తోంది. శాంతి భద్రతల విషయంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏ ముఖ్యమంత్రిని దించాలన్నా, ఏ ముఖ్యమంత్రిని పైకి ఎక్కించాలన్నా హైదరాబాదులో

حیدرآباد میں کرفیو لگاؤ اس کو لگاؤ اس کو لگاؤ----

పద్ధతిలో ఉండేది. మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డిని దింపి నేదురుమల్లి జనార్థన రెడ్డిని ముఖ్యమంత్రి పీఠం ఎక్కించి అల్లర్లు సృష్టించింది ఎవరు?

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : (మైకు లేకుండా): చనిపోయిన వ్యక్తుల గురించి మాట్లాడవద్దు.

మిస్టర్ ఛైర్మన్: ఆధారాలు లేకుండా మాట్లాడవద్దు. ఆ విషయం వదిలి పెట్టి మిగతా విషయాలు మాట్లాడండి. ఒకసారి ఛైర్మన్‌గారు మాట్లాడవద్దు అన్నప్పుడు మాట్లాడవద్దు..

శ్రీ సబావత్ రాములు నాయక్ : గౌరవ సభ్యులకు బాధ అనిపించినా జరిగిన చరిత్రలు అలాగే ఉంటాయి. ఆధారాలు లేకపోవచ్చు, గానీ జరిగిన సంఘటనలు, చరిత్రలు తెలుస్తాయి. సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డిగారంటే నాకు వ్యక్తిగతంగా అభిమానమే. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. అనేక కార్యక్రమాలు చేశారు. కానీ ఉన్న వాస్తవాలు మాట్లాడవద్దు అంటే కొంచెం బాధ కలుగుతుంది. బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై తెలంగాణ, జై కెసిఆర్, జై సేవాలాల్.

మిస్టర్ ఛైర్మన్: 2017, మార్చి 18, శని వారం ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 1.59p.m. to meet again at 10.00 a.m. on Saturday, the 18th March, 2017.)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana  Legislative Council and Printed at  the Assembly Press, Public Gardens, Hyderabad.”**